తండ్రి అంత్యక్రియలకు వచ్చి కొడుకు మృతి



విశాలాంధ్ర-బద్వేలు: నియోజకవర్గంలోని గోపవరం మండలం కాల్వపల్లె గ్రామంలో తండ్రి కొడుకు మృతి చెందడంతో గ్రామంలో విషాదశాయ అలముకున్నాయి గ్రామంలో మున్నెల్లి సుబ్బరాయుడు (70) అనారోగ్య కారణాలతో మంగళవారం మృతి చెందాడు మృతునికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె కలదు. వెంకటరమణ గత పది సంవత్సరాల క్రితం కువైట్ లో చనిపోయాడు ఆరోగ్యం బాగాలేక. ఉన్నటువంటి పెద్ద కుమారుడు వెంకటసుబ్బయ్య కువైట్ లో పనిచేస్తూ పదిరోజుల క్రితం నివాసం ఉంటున్న నెల్లూరుకి వచ్చాడు. ఈరోజు పొద్దున తండ్రి మరణ వార్త తెలియడంతో నెల్లూరు నుంచి కాల్వపల్లి కి వచ్చి తండ్రి దహన సంస్కారాలకు కావలసిన సామాన్లు కొరకు బద్వేల్ కి వచ్చి తిరుగు ప్రయాణంలో బద్వేల్ చెరువు కట్ట మీదికి రాగానే కళ్ళు తిరుగుతున్నాయనివి ద్విచక్ర వాహనం ఆపాడు అతని వెంట ఉన్నా అతని బంధువు వెంటనే ఆటోలో ఎక్కించి ఇంటికి పంపించాడు ఇంటి దగ్గరికి రాగానే ఆటో దిగుతుండగానే అక్కడికక్కడే గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయాడు.



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం, 17 జులై 2025 8 పేజీలు

నిరుద్యోగ యువత అప్రమత్తంగా ఉండాలి

- నకిలీ ఉద్యోగాలు, ఫేక్ అపాయింట్మెంట్ లెటర్లతో ఆన్ లైన్ మోసాలు
- ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

2 లో

క్రిస్‌సిటీ అభివృద్ధికి శ్రీకారం

- 4.5లక్షల ఉద్యోగాలు కల్పనకు ప్రభుత్వ కృషి
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడి

2 లో

రీసర్వే పక్కాగా చేయాలి

- ఇంచార్జి కలెక్టర్, జేసీ అదితి సింగ్
- అన్ని జిల్లాల జాయింట్ కలెక్టర్లతో విసి ద్వారా సమీక్షించిన సీసీఎల్ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి నక్క ప్రభాకర్ రెడ్డి

2 లో

చేనేత పింఛన్లలో

గోల్‌మాల్

- బోగస్ గుర్తింపు కార్డులు !
- నెలకు రూ.17,48,000 పక్కదారి
- పట్టణంలో మగ్గాలు లేని వైనం
- తొలగింపునకు ప్రభుత్వానికి ఫిర్యాదు

ఎర్రగుంట్ల నగర పంచాయతీ పరిధిలో బోగస్ గుర్తింపు కార్డుల ద్వారా చేనేత పింఛన్లు పొందుతున్న వారి తీరు గురించి పలువురు చర్చించుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బోగస్ దివ్యాంగ పింఛన్లపై కఠినంగా వ్యవహరిస్తున్న ప్రస్తుత నేపథ్యంలో ఎర్రగుంట్లలోని అనర్హులు పొందుతున్న చేనేత పింఛన్లపై ఆసక్తికర వాతావరణం నెలకొంది.

స్థానికంగా నివాసం ఉంటున్న ఓ చేనేత సొసైటీ నిర్వాహకుడు గతంలో చాలామందికి చేనేత కార్మికుల గుర్తింపు కార్డులు ఇవ్వడం జరిగింది. దీంతో వీరు వీవర్స్ కింద పింఛన్లు పొందుతున్నారు. మున్సిపల్ పరిధిలో మచ్చుకు 10 మగ్గాలు కూడా లేవు. ప్రస్తుతం ఇక్కడ 437 మంది వీవర్స్ కింద ప్రతి నెల రూ 4వేల వంతున పింఛను పొందుతుండడం జరుగుతోంది. నెల నెల వీరికి అక్షరాల రూ. 17, 48,000 వంతున ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని చెప్పవచ్చు. ఇలా పింఛన్ మొత్తాన్ని స్వీకరిస్తున్న వారిలో అన్ని సామాజిక కులాల వారు ఉండటం గమనార్హం. చేనేత వృత్తి పద్మశాలి సామాజిక వర్గీయుల కుల వృత్తి అన్న విషయం జగద్వితం. కానీ ఎర్రగుంట్లలో కాపులు, ముస్లింలు ఇతర కులాల వారు కూడా చేనేత కార్మికుల కింద పింఛన్లు పొందడం కొసమెరుపు. ప్రభుత్వం తప్పుడు సదరన్ సర్టిఫికెట్లతో వికలాంగుల పింఛన్లు పొందుతున్న వారిని గుర్తించి వారి పింఛన్లు రద్దు చేసేందుకు చర్యలు తీసుకుంది. అదే తరహాలో ఇలాంటి బోగస్ చేనేత పింఛన్లను కూడా తొలగించడం ద్వారా ప్రజాధనాన్ని పరిరక్షించడంతో పాటు నిజమైన అర్హులకు ఈ పింఛన్లు దక్కేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. బోగస్ పింఛన్ల వ్యవహారంపై కొందరు ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

విశాలాంధ్ర-యర్రగుంట్ల..

విచారణ జరిపి తొలగించేందుకు చర్యలు

- కమిషనర్ శేషఫణి

"బోగస్ చేనేత పింఛన్ల విషయాన్ని మున్సిపల్ కమిషనర్ శేషఫణి వద్ద ప్రస్తావించగా సమగ్ర విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదించడంతో పాటు వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు."

దగా పడ్డ తెలుగు ప్రజల పక్షాన పోరాడుతాం

విశాలాంధ్ర-కడప: దగా పడిన తె లుగు ప్రజల పక్షాన కాంగ్రెస్‌పార్టీ పోరాడు తుందని ఆ పార్టీ పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి ధ్రువకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను ఎలా మోసం చేయాలన్న విష యానికి వస్తే చంద్రబాబు తర్వాతే మరె వరైనా ఉంటారన్నారు. లేనిది ఉన్నట్లు అబూత కల్పన చేయగల మాయావి చంద్ర బాబే అన్నారు. కూటమి పాలనలో ఆడబి డ్డలకు రక్షణ పూర్తిగా కరువైందన్నారు. ఇంత రకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీ కూడా సంపూర్ణంగా అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. ఓట్లు వేయించుకొని అవసరం తీరాక హామీలను గాలికి వదిలే సారన్నారు. రైతన్నలకు అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయం ఇంతవ రకు అందలేదన్నారు. బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ అందిస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేశారన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా ఉద్యోగాలు కల్పించ కుండా నిరుద్యోగ భృతి చెల్లించకుండా యువతను దగ చేశారన్నారు. 18 ఏళ్ల నిండి 59 ఏళ్ల వయసు వరకు మహిళలకు నెలకు 1500 వందలు ఇస్తామని ఏడాది దాటినా ఆ ఊసే ఎత్తడం లేదన్నారు..! రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అచంచలమైన విశ్వాసంతో రాహుల్ గాంధీ కోసం షర్మిలమ్మ పాలన కోసం ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలంటే అది కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుంది అనే విషయాన్ని బలంగా నమ్మారు కాబట్టి. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రతిసారి ప్రజలను దగా చేస్తున్న ముఖ్యమంత్రి బహు శా చంద్రబాబు గారు ఒక్కరే అన్నారు. పంటలకు నీళ్లు ఎలా ఇయ్యాలనో, రైతుల కు మంచి ప్రోత్సాహకాలు ఇవ్వాలనో, ప్రజ లకు ఇంకా మంచి పనులు ఏమి చేయాలో ఆలోచన చేయాలి తప్ప ఎంతసేపు పక్కనో ళ్లను ఎలా ఇబ్బంది పెట్టాలి, ఇతర పార్టీ నాయకులను ఎలా ఇబ్బంది పెట్టాలి అని ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథ కాలకు పేర్లు మార్చుకొని ఈ పథకాలను అమలుపరచామని ఈ పథకాలు నా కొడుకు ఆలోచనతో తీసుకొచ్చాము అని ఏమాత్రం సంకోచం లేకుండా నిస్సిగ్గుగా చెప్పుకునే స్థాయికి మీరు దిగజారిన తీరు చాలా ఆశ్చర్యానికి గురి చేస్తుందన్నారు. నాణ్యమైన మద్యాన్ని సరసమైన ధరలకు అందిస్తాము అని చెప్పిన ఏకైక ముఖ్య మంత్రి దేశ చరిత్రలోనే చంద్రబాబు ఒక్కరే. మంచి విద్యనందిస్తాం మంచి వైద్యాన్ని అందిస్తాం అని చెప్పే నాయకులను చూశాను కానీ ఈ రకంగా తాగి మీ ఆరోగ్యాలు పాడు చేసుకోండి అని చెప్పే ముఖ్యమంత్రి దొరకడం ఈ రాష్ట్ర ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అన్నారు.

- ప్రజలను ఎలా మోసం చేయాలో చంద్రబాబు తర్వాతే ఎవరైనా.
- లేనిది కూడా ఉన్నట్లు అబూత కల్పన చేయగల మాయావి చంద్రబాబు.
- కూటమి ప్రభుత్వంలో ఆడబిడ్డలకు రక్షణ కరువు
- కాంగ్రెస్ ఇన్‌చార్జి ధ్రువ

నిరుద్యోగ యువత అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి

విశాలాంధ్ర-రాయచోటి: ఇటీవల కాలంలో ఆన్‌లైన్ ద్వారా నిరుద్యోగ యువతను లక్ష్యం గా చేసుకుని కొందరు వ్యక్తులు మోసాలకు పాల్పడుతున్నారని, అప్రమత్తంగా ఉండాల ని, అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు యువతకు సూచించారు. నకిలీ కంపెనీలు, ఫేక్ నోటిఫికేషన్లు, జాతీయ అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాల పేరిట మోసగాళ్ళు డబ్బులు వసూలు చేస్తున్నారు. ఎక్కువ మంది యువత అధిక ఆదాయం ఆశతో, విదేశీ అవకాశాల పేరుతో మోసా నికి గురవుతున్నారు. మోసగాళ్ళు యూపీ ఎస్సీ, ఎస్ఎస్సి, ఆర్ఆర్బి, ఏపీపీఎస్సీ వంటి సంస్థల పేరు తో, ఇతర ఆకర్షణీయమైన సంస్థల పేరుతో, ఫేక్ అపాయింట్మెంట్ లెటర్లు సృష్టిస్తున్నారు. ఒక్కసారి ఫీజు చెల్లిస్తే ఉద్యోగం ఖాయం అనే నకిలీ వెబ్‌సైట్లు డొమెయిన్లు ఉపయోగించడం ఐటీ ఇతర దేశాల్లో ఉద్యోగాలు ఉన్నాయని చెబుతారు. ఉద్యోగ నోటిఫికేషన్లను మాత్రమే అధికారిక వెబ్‌సైట్లలో పరిశీలించండి (ఉదా: హెచ్‌టిటిపిఎస్://డబ్ల్యుడబ్ల్యు.ఏపీ.జీవోవి.ఇన్, ఎస్ఎస్సి, ఎన్ఐసి.ఇన్). ఇంటర్వ్యూ లేకుండా నేరుగా ఉద్యోగం ఇస్తామంటే అనుమానం ఉందేమో గ్రహించండి. ఎటువంటి ఉద్యోగానికైనా డబ్బు అడిగితే అది మోసం కావచ్చు. కొత్త కొత్త రూపాలలో మోసగాళ్ళు వస్తున్నారని నిరుద్యోగ యువత అప్రమత్తంగా ఉండాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

క్రిస్‌సిటీ అభివృద్ధికి శ్రీకారం

మొదటి పేజీ తరువాయి

విశాలాంధ్ర-రాయచోటి: ఆంధ్రరాష్ట్రంలో క్రిస్‌సిటీ అభివృద్ధితో 4,67,500మందికి ఉద్యోగుల కల్పనకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 6కృష్ణపట్నం పారిశ్రామిక నగరం (క్రిస్ సిటీ) అభివృద్ధికి 66 ప్రాజెక్టులకు రూ.37,500 కోట్లతో ప్రాజెక్టు పూర్తి చేస్తున్న కూటమి ప్రభుత్వం అని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. 2027 ఫిబ్రవరి నాటికి ప్రాజెక్టు పూర్తిచేసే లా శరవేగంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. క్రిస్‌సిటీ అభివృద్ధికి ఉన్నఅడ్డంకు లను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్న కూటమి ప్రభుత్వం అని తెలిపారు.

కేంద్ర బృందం పర్యటన

విశాలాంధ్ర-రామసముద్రం: మండలంలోని కురిజాల గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీ ణ 2025 కార్యక్రమాన్ని బుధవారం కేంద్ర బృంద సభ్యుడు హేమంత్ పరిశీలించారు. గ్రామాలలో పారిశుద్ధం, మురుగునీటి నిర్వ హణ, తడి చెత్త - పొడి చెత్త సక్రమ నిర్వహ ణ, ఎన్‌డబ్ల్యూపిసి షెడ్ సందర్శించి కం పోస్ట్ తయారీ గురించి మరుగుదొడ్ల విని యోగం గురించి గ్రామాల్లోని కుటుంబాల తో విచారణ జరిపారు. అంగన్వాడి సెంట ర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాల ల్లోని మరుగుదొడ్లు,సామూహిక మరుగుదొ డ్ల వినియోగం పారిశుద్ధ్య నిర్వహణ పారి శుద్ధ్య పరిస్థితులు గురించి సర్వే నిర్వహించి ఆ గ్రామపంచాయతీలకు ర్యాంకులు ఇవ్వ డం జరుగుతుందని సందర్భంగా హేమం త్ పేర్కొన్నారు. సర్పంచ్ మంగమ్మ, ఎంపీడీ వో గఫూర్, మదన పల్లి రిసోర్స్ పర్సన్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రెడ్డి నర సింహులు, ఇంజనీరింగ్ సహాయకులు శ్రా వణి వెల్ఫేర్ సహాయకులు సుబ్రహ్మణ్యం, ఆశా వర్కర్ రత్నమ్మ, సంఘమిత్ర భూలక్ష్మి, ఏఎన్ఎం రుక్మిణి పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిపాలనకు ఏడాది పూర్తి

- జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్, బీసీ సెల్ అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-చెన్నూరు: స్వామి పరిపాలనకు ఏడాది కాలం సందర్భంగా ప్రజల వద్దకు వెళ్లి సంక్షేమ పథకాల వివరణ అడిగి తెలుసుకోవాలని ఉద్దేశంతో సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని చేపట్టిందని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్, బీసీ సెల్ అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రహ్మణ్యంలు వివరించారు. బుధవారం రామనపల్లెలోని 90వ బూతులో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన పథకాలను, అందని వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పాలనకంటే కంటే ఏడాది టీడీపీ ప్రభుత్వం పాలనలో ముఖ్యమైన పథకాలకు ఎక్కువ ఖర్చు చేసిందని స్పష్టం చేశారు.ఏడాది పరిపాలనలో జరిగిన మంచిని వివరించారు. పెన్షన్, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, తల్లికి వందనం ద్వారా ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికి డబ్బులు,రాష్ట్రంలో సిమెంట్ రోడ్స్ వేయడం, ప్రధాన రహదారుల్లో పెద్ద గుంతలు పూడ్చడం ప్రజల కష్ట సుఖాల్లో ప్రభుత్వం అండగా ఉందని తెలిపారు. ఏమైనా సమస్య లు ఉంటే చెప్పండి అని ప్రజల నుంచి తెలుసుకున్నారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మురళి, గుర్రప్ప, భవాని, వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

ఫక్రుద్దీన్ సేవలు ప్రశంసనీయం..

- ప్రిన్సిపాల్ సెక్రెటరీ సీహెచ్ శ్రీధర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: పవిత్రమైన హాజీలకు సేవ చేయడం ఎంతో పుణ్యకార్య మని మైనార్టీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సి. హెచ్. శ్రీధర్. ఐఏఎస్ పేర్కొన్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం హజ్ - 2025 కు హజ్ ఇన్స్పెక్టర్ గా నగరపాలక ఉర్దూ మెయిన్ పాఠశాలలోని స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్‌గా విధులు నిర్వహి స్తున్న బెపారి ఫక్రుద్దీన్ (సయీం)'కు ఎంపిక చేసి హాజీలకు గైడ్ గా సేవలందించడానికి కడప జిల్లా నుండి నియమించడం జరిగిందని, సుమారు 285 హాజీలకు హజ్ ఇన్స్పెక్టర్ గా సౌదీ అరేబియాలోని పవిత్రమైన స్థలాలు మక్కా మరియు మదీనా లలో తమ సేవలను విజయవంతంగా పూర్తి చేసి రిపోర్ట్ రాష్ట్ర ప్రభుత్వానికి, హజ్ కమిటీకి ఫక్రుద్దీన్ అందించారు.ఈ సందర్భంగా హజ్ కమిటీ చైర్మన్ 'హసన్ భాష' ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షేక్.గౌస్ పీర్ లు మాట్లాడుతూ.. " హాజీలకు సేవ చేయడం ఎంతో పుణ్య కార్య క్రమమని అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం హాజీలకు చేసిన సేవలను గుర్తించి విజ యవాడలోని 'షాజపూర్ ముసాఫిర్ ఖానా' లో 15 జులై 2025 మంగళవారం హజ్ కమిటీ చైర్మన్ 'హసన్ భాష' ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షేక్.గౌస్ పీర్, కమిటీ డైరెక్టర్లు ఫక్రుద్దీన్ ను జ్ఞాపికలతో ఘనంగా సన్మానించడం జరిగింది.

పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: పిల్లలు పుట్టినప్పటి నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు వేయించి పిల్లలు ఆరోగ్యాలను కాపాడాలని తంబిళ్లవారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్ వైజర్ బాలకృ ష్ణంరాజు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాల వలన క్షయ,పోలియో, హెపటై టిస్ - డిఫ్తిరియా, కోరింత దగ్గు, ధను ర్వాతం పొంగు,మీజిల్స్, రుబెల్లా లాంటి ప్రాణాంతక వ్యాధులు రావన్నారు. ఈ టీకా వలన పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. టీకాల పట్ల నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఆరోగ్య కార్య కర్తలు, ఆశా కార్యకర్తలు విజయమ్మ, నాగరత్న తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఇర్ఫాన్ బాషా

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ద్వితీయ వార్షికోత్స వ రక్తదాన వారోత్సవాల సందర్భంగా సం యుక్త స్వచ్ఛంద సేవా సంస్థల వారి ఆధ్వ ర్యంలో బుధవారం పట్టణంలోని స్థానిక పుట్ట పర్తి సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన రక్తదాన శిబి రంలో, శ్రీశ్రీ హోలిస్టిక్ హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరంలో ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్. ఇర్ఫాన్ బాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క రూ తమ విధిగా రక్తదానం చేయాలని, రక్తదా నం చేయడం ప్రాణదాతలు కండి అని అన్నా రు. రక్తం చిందించే రోజులకు స్వస్తి పలకాలని రక్తం అందించే రోజులకు స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు, స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు, పెద్దఎత్తున యువకులు రక్తదానం చేశారు.

మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన రాజారాం రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మున్సి పల్ కమిషనర్ రవిచంద్రారెడ్డిని మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి తనయుడు రాజారాం రెడ్డి రక్తదాన వారోత్సవాల సందర్భంగా స్వచ్ఛంద సేవా సం స్థల ఆధ్వర్యంలో పుట్టపర్తి సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషనర్‌ను సత్క రించారు. మల్లెల రాజారాం రెడ్డి రక్తదానం చేశారు.

రీసర్వే పక్కాగా చేయాలి

మొదటి పేజీ తరువాయి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: జిల్లాలో భూ రీసర్వేను పక్కాగా నిర్వహించాలని మండల, గ్రామస్థాయిలో తహసిల్దార్లు సర్వేయర్లు, వీఆర్వోలను ఇంచార్జి కలెక్టర్ మరియు జేసీ అదితి సింగ్ ఆదేశించారు. బుధవారం విజయవాడ నుండి భూముల రీ సర్వే, రెవెన్యూ సమస్యలు తదితర అంశాలపై అదనపు సీసీఎల్ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి నక్కల ప్రభాకర్ రెడ్డితో అన్ని జిల్లాల జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీసీలో రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ.. భూముల రీ సర్వే, రెవెన్యూ సమస్యల వల్ల ఏ ఒక్కరు అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, పేదలందరికీ ఇల్లు వంటి పథకాలకు అనర్హులు కాకూడదన్నారు. ప్రతి ఒక్కరు నిబద్ధతతో పని చేయాలని అధికారులను ఆదేశించారు.

పాస్‌పోర్టు పోయింది

అన్నమయ్య జిల్లా, వీరబల్లి మండలం వీరబల్లి పంచాయతీ, తూర్పుపల్లెకు చెందిన షేక్ అమీర్ బాష పాస్‌పోర్టు నెంబరు N.9452981 గల పాస్‌పోర్టు వీరబల్లి నుండి రాయచోటికి ఆటోలో వెళ్లేటప్పుడు బ్యాగు పోయింది. బ్యాగులో పాస్‌పోర్టు వున్నది. దొరికినవారు తమకు ఇవ్వగలరని మనవి. ఫోను నెం. 8555051112.

రేపు సిపిఐ కడప నగర 7వ మహాసభ

- మున్సిపల్ కార్యాలయం నుంచి భారీ ప్రదర్శన
- విశ్వేశ్వరయ్య భవన్‌లో సభ
- హాజరుకానున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య

విశాలాంధ్ర-కడప రూరల్: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నగర 7వ మహాసభల సందర్భంగా రేపు ఉదయం 10 గంటలకు కడప మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుండి ప్రదర్శనగా ఎర్రముక్కపల్లి మీదుగా విశ్వేశ్వరయ్య భవన్ వరకు, అనంతరం జరిగే మహాసభను విజయవంతం చేయాలని సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ పేర్కొన్నారు. బుధవారం జరిగిన సిపిఐ ఎర్రముక్కపల్లె శాఖ మహాసభలో పాల్గొన్న వెంకట శివ మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సిపిఐ ప్రాథమిక స్థాయి శాఖ మొదలుకొని నగర, జిల్లా, రాష్ట్ర ,జాతీయ మహాసభలు జరుగుతాయన్నారు. నగరంలో పలు శాఖల మహాసభలు పూర్తిచేసుకుని శుక్రవారం ఉదయం 10 గంటలకు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుండి ప్రదర్శనగా యర్రముక్కపల్లి మీదుగా హౌసింగ్ బోర్డు కాలనీలో గల గాంధీనగర్ హైస్కూల్ ప్రక్కన గల ఇంజనీర్స్ అసోసియేషన్ హాలు, విశ్వేశ్వరయ్య భవన్ వరకు, అనంతరం మహాసభ జరుగుతుందన్నారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు హాజరవుతున్నారన్నారు. సిపిఐ వందేళ్ల ప్రస్థానంలో అనేక పోరాటాలు, త్యాగాలు అజరామరమైనవన్నారు. కడప నగర సమగ్రాభివృద్ధి, ప్రజల సుస్థిరాభివృద్ధి సామాజిక న్యాయం సాధన లక్ష్యంగా సిపిఐ నగర మహాసభ జరుగుతున్నట్లు వారు పేర్కొన్నారు. కడప నగర సమగ్ర అభివృద్ధికి ప్రత్యామ్నాయ విధానాలు, ప్రజా జెండాను రూపొందించుకొని భవిష్యత్తు ఉద్యమానికి నాంది పలికే విధంగా సిపిఐ నగర మహాసభలు అందుకు వేదిక కానున్నాయన్నారు. నగర మహాసభల ప్రదర్శన, సభలను విజయవంతం చేయాలన్నారు. సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు కుంటి వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన మహాసభలో నగర సహాయ కార్యదర్శులు కేసీ బాదుల్లా, సిపిఐ సీనియర్ నాయకులు నాగార్జున రెడ్డి, ఎర్రముక్కపల్లె శాఖ కార్యదర్శి వేముల ఓబులేసు, శాంతమ్మ, సుబ్బరాయుడు, లక్ష్మీ నరసమ్మ, పార్వతి, ప్రియదర్శిని, హేమ తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ రైతును ఆదుకోవాలి: కాంగ్రెస్

విశాలాంధ్ర-వేంపల్లి: వర్షాభావ పరిస్థితుల కారణంగా దెబ్బతిన్న వేరుశనగ రైతును ఆదుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సింగం రామకృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా ముదివేడు ప్రాంతంలో దెబ్బతిన్న వేరుశనగ పంటను బుధవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ "వర్షాన్ని నమ్ముకొని సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండే విధానాలు అమలులో ఉన్నాయని గుర్తుచేశారు. "ఇప్పుడు మళ్లీ కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే రైతుల బతుకుల్లో వెలుగులు వస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని పునరుద్ధరించేందుకు షర్మిలారెడ్డి చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. 'కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా రైతుల పక్షాన నిలుస్తుందన్నారు. ఆ మేరకు ప్రభుత్వం స్పందించాలని ఆయనతో రైతులు కోరారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనుసరించాలి

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని నూలివీడు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారిణి గౌతమి పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ సీసీఆర్సీ కార్డ్స్, వేరుశనగ పంటలో పాటించాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు వివరించారు. అంతేగాక డ్రోన్ యొక్క ఉపయోగాలు, అది ఎలా పనిచేస్తుంది అనేది ప్రత్యక్షంగా రైతులకు చూపించారు. అలాగే వర్షా భావ పరిస్థితుల్లో రైతులు అందరూ చిరు ధాన్యాలు సాగుచేయలని సూచించారు. ఏడీఏ, ఏఈఓ, వీహెచ్ఏ, పకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పీర్ల పండుగకు విచ్చేయండి

విశాలాంధ్ర-రాయచోటి: పెద్దమండ్యం మండలంలోని కలిచర్లలో శుక్రవారం జరిగే పీర్ల పండగ (మొహరం) సందర్భంగా స్థానిక వైఎస్ఆర్సి పి మైనార్టీ నాయకులు మదనపల్లిలో ఏంఎల్ఏ పెద్దిరెడ్డి ద్వారాకా నాథ రెడ్డి ఆయన కార్యాలయంలో ఆహ్వానం పలికా రు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, వైస్ సర్పంచ్ అమీన్ పీర్, వైఎస్ఆర్సిపి నాయకులు మధుకరాచారి, గౌస్ బాషా, అమీన్, అల్తాఫ్ కాదర్ షరీఫ్, జా ఫ్రీ మరియు వైఎస్ఆర్సిపి మైనార్టీ యూత్ పాల్గొన్నారు.

కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తున్న పాలకవర్గాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సమానపనికి సమాన వేతనం ఇవ్వకుండా మున్సిపల్ కార్మికులతో పాలకవర్గాలు వెట్టిచాకిరి చేయిస్తున్నాయని కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి నర్రెడ్డి తులసీరెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు బుధవారం నర్రెడ్డి తులసిరెడ్డి మద్దతు తెలిపారు. తులసిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంజనీరింగ్ కార్మికులకు పారిశుధ్య కార్మికులకు ఒకే జీతం అమలులో ఉండగా కాని స్కిల్డ్, సెమిస్కిల్డ్ జీతాలు చెల్లించాలని నాటి టిడిపి ప్రభుత్వం కోరడంతో ఆనాడు జీవో నెం.30ని తీసుకువచ్చిందన్నారు. కార్మికులు మంచినీటి సరఫరా, వీధిలైట్లు, టౌన్ ప్లానింగ్, పార్కులు, వీక్ వర్కర్లు, డ్రైవర్లు, మెకానిక్, వెటర్నరీ తదితర విధులు నిర్వహిస్తున్నప్పటికి చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నారన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటడంతో మరో ప్రక్క ఇంటి బాడుగలు చెల్లించలేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్మికులు సమస్యలు తక్షణం పరిష్కరించాలని వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. జీఓ నెం.36ప్రకారం జీతం 24 500కు పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు పీఎండీ నజీర్, జిలానీ బాషలు మాట్లాడుతూ కార్మికుల కష్టాలను ప్రభుత్వం గుర్తించాలన్నారు. కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కార్మికులు సమస్యలు పరిష్కరించేవారకు తాము అండగా ఉంటాం అన్నారు.

ఇంజనీరింగ్ సెమిస్టర్ ఫలితాలలో శ్రీ సాయి విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల(అటానమస్) ఇంజనీరింగ్ మొదటి, రెండవ సెమిస్టర్ విద్యార్థినీ విద్యార్థులు, యూనివర్సిటీ విడుదల చేసిన ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించారని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో యు.తపస్విని 94.3 శాతంతో మొదటి ర్యాంకు, పి.లక్ష్మీదేవి 87.3 శాతంతో రెండవ ర్యాంకు బి.అంజలి 86.6.శాతంతో మూడవ ర్యాంకు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగము నుంచి ఎస్.సనా 92.6 శాతంతో మొదటి ర్యాంకు, కే.యోగ దీపిక 91.6 శాతంతో రెండవ ర్యాంకు, బి.నవ్య 91.5 శాతంతో మూడవ ర్యాంకు సాధించి యూనివర్సిటీ స్థాయిలో అగ్రగామిగా నిలిచారని తెలియజేశారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులను, ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను అభినందిస్తూ, నాక్ బి ప్లస్, అటానమస్ హోదాలతో ఉన్నత ప్రమాణాలతో కూడిన సాంకేతిక విద్యను అందించి ప్రతి ఒక్కరికి ఉద్యోగ, ఉపాధి భరోసా కల్పించడానికి మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వెంకటరమణ, సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.నాగేంద్ర, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి శుభహాన్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగాధిపతి ఎ.కరుణాకర్, అధ్యాపకులు అభినందించారు.

రక్తదాతలు దైవంతో సమానం

- ప్రమాద బాధితులకు అండగా దాతల బ్లడ్

విశాలాంధ్ర-యర్రగుంట్ల: శిబిరాలలో దాతల ద్వారా సేకరిస్తున్న రక్తం ప్రమాద బాధితులకు అండగా నిలుస్తోందని రక్త దాతలు దైవంతో సమానులని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ అగాపే ఫౌండేషన్ చైర్మన్ జాన్ పేర్కొన్నారు. ద్వితీయ వార్షిక రక్తదాన వారోత్సవాలలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటయింది. జిల్లాలోని పలు స్వచ్ఛంద సేవా సంస్థలు, అగాపే ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కొనసాగిన శిబిరంలో పలువురు తమ రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు వారం రోజులపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాలలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ప్రస్తుతం బ్లడ్ బ్యాంక్‌లలో రక్త నిల్వలు తగ్గిపోయిన నేపథ్యంలో ఇలాంటి శిబిరాల ద్వారా రక్తాన్ని సేకరించి అవసరమైన వారికి సకాలంలో అందించడం గొప్ప శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఈశ్వర్ రెడ్డితో పాటు లోకేశ్వర్ రెడ్డి, శివరామిరెడ్డి రమణారెడ్డి, మానవతా రఘురామిరెడ్డి, విజయ్ కుమార్, రామ మోహన్, మధుసూదన్ రెడ్డి,మల్లికార్జున రెడ్డి, కత్తి ప్రతాపరెడ్డి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

వాతావరణ బీమా గడువు పొడవుంచాలని రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర-రాయచోటి: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా రైతు సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి బుధ వారం కలెక్టర్ ఆఫీసు దగ్గర అగ్రికల్చర్ జెడి కి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ వినతి పత్రంలో కనపరిచినటువంటి డిమాండ్లు బ్యాంకుల దగ్గర క్రాప్ లోన్లు తీసుకున్నటువంటి రైతు రుణాలను రెన్యువల్ చేసుకోలేని పరిస్థితుల్లో కొన్ని లోన్లు పెండింగ్లో ఉన్న దానివలన వాతావరణ బీమా జూలై 15 కు అయిపోయిందని ప్రభుత్వాలు తెలియజేయడం జరిగింది. అయితే మేము రైతు సంఘం గా ఆగస్టు 15 తేదీకి గడువు ఇయ్యాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరుచున్నాము. రైతులకు వచ్చినటువంటి కష్టాలు మరెవరికి రాకూడదు అన్నమయ్య జిల్లాలో కరువు ఒక వైపున అకాల వర్షాలతో మరి వైపున పెట్టిన పంట చేతికి రాక వచ్చిన పంట గిట్టుబాటు ధర లేక రైతు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఈ జిల్లాకు వెంటాడుతుందని మేము రైతు సంఘం గా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఒకటే డిమాండ్ చేస్తున్నాం బ్యాంకులలో రెన్యువల్స్ చేస్తామంటే కనీసం రైతులు వడ్డీ కట్టే పరిస్థితి కూడా లేని దుస్థితిలో ఇబ్బంది పడుతున్నారు అందుకుగాను ఈ గడువు కోరుతున్నాము కూటమి ప్రభుత్వం రైతుల పైన దయాదైచనాలు ఉంచి రైతుకు ఖరీఫ్ సీజన్కు సంబంధించిన బడిన పెట్టుబడులు సహాయం కింద అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ 20000 రూపాయలు ఈ నెల లోపల రైతుల ఖాతాలకు జమచేసి రైతులకు విత్తనములు కానీ ఎరువులు మందులు 90%తో సబ్సిడీ మంజూరు చేసి రైతులను కాపాడే బాధ్యత కూటమిపైన ఉందని మేము తెలియజేస్తూ బ్యాంకులు దగ్గర తీసుకున్న లోన్లు కూడా మాఫీ చేసి రైతులకు మరి రుణాలు మంజూరు చేస్తే బాగుంటుందని మేము కూటమి ప్రభుత్వానికి మరి మరి విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో రామాపురం మండలం అధ్యక్షులు నవీన్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి షబ్బీర్, ఉపాధ్యక్షుడు సయ్యద్ ఆఫీసర్ పాల్గొనడం జరిగింది.

బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా గురుప్రసాద్

- సన్మానించిన జిల్లా జనరల్ సెక్రటరీ కోనేటి కృష్ణప్రదీప్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు భారతీయ జనతా పార్టీ నందు గత 35 సంవత్సరాలుగా సేవలందిస్తున్నటువంటి కొండాపురు గురు ప్రసాద్‌కు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా బాధ్యతలు ఇచ్చింది. పార్టీలో టౌన్ ప్రెసిడెంట్‌గా మరియు క్రియాశీలక సభ్యునిగా కొనసాగిస్తూ ఉండటం వలన భారతీయ జనతా పార్టీ ఆయనను స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి కృష్ణప్రదీప్ రెడ్డి పార్టీ సభ్యులతో కలిసి గురుప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. ఇంకా ఎన్నో గొప్ప పదవులు బాధ్యతగా తీసుకొని నెరవేర్చాలని మనస్పూర్తిగా కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు అసెంబ్లీ కో కన్వీనర్ వర్లపాడు గౌరీశంకర్ మాట్లాడుతూ పార్టీ నందు క్రియాశీలక పాత్ర పోషించినటువంటి గురుప్రసాద్‌కు ఈ బాధ్యత రావడం చాలా ఆనందంగా ఉందని, కష్టపడే వారికి బీజేపీ నందు ఎప్పటికి మంచి అవకాశం ఉంటుందనడ్డ విశయానికి ఇదే నిదర్శనం అని ఆయన తెలిపారు. స్టేట్ కౌన్సిల్ మెంబర్ గురుప్రసాద్ మాట్లాడుతూ పార్టీలో గత 35సంవత్సరాలుగా చేస్తున్నటువంటి సేవలకు పార్టీ నన్ను ఎప్పటి నుంచో గుర్తించిందని, ఇంకా రాష్ట్ర స్థాయి పదవులు కూడ నేను బాధ్యతగా నిర్వహించి పార్టీ అభివృద్ధికి మరింతగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సుగుమంచిపల్లె రవిశంకర్, రాజుపాలెం మండల అధ్యక్షుడు ముల్లా అస్మద్, యువమోర్చా నగర అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి, సతీష్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం బ్రిడ్జిలు త్వరలో పూర్తి చేస్తాం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని రవీంద్రనగర్ వద్ద ఉన్న షామిరియా బ్రిడ్జ్, లా కాలేజ్ బ్రిడ్జ్‌లు చాలా కాలంగా నిర్మాణానికి నోచుకోక ట్రాఫిక్ సమస్యలతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారనీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం వీటిని పూర్తి చేస్తామని కడప ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రెడ్డప్ప గారి మాధవి రెడ్డి , తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి లు అన్నారు బుధవారం. బ్రిడ్జి స్థలాలను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఈ బ్రిడ్జ్ ల నిర్మాణం చేస్తామని ఇందులో భాగంగా హైదరాబాద్ నుంచి ఇంజనీరింగ్ నిపుణులు తీసుకొచ్చి స్థల పరిశీలన చేసి, బ్రిడ్జ్‌ల నిర్మాణానికి అవసరమైన ప్రణాళికను రూపొందిస్తున్నారు. తొందరలో ఈ బ్రిడ్జ్ ల నిర్మాణం ప్రారంభం అవుతాయన్నారు. దీంట్లో ఎటువంటి అనుమానాలు లేవు. ప్రతిపక్షాలు ఏవేవో మాట్లాడుతా ఉంటాయి అవన్నీ మేము పట్టించుకోము మా పని మేము చేసుకుంటా పోతామన్నారు క డప నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం అని శ్రీనివాసరెడ్డి అన్నారు.

విద్యార్థిని చంపిన వారికి శిక్ష వేయాలి: ఐద్వా ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. గండికోటలో విధ్యార్థిని చంపిన వారికి త్వరగా శిక్ష వేయాలని డిమాండ్ చేశారు. హత్య చేసిన వారు ఎవరు అనేది ఇంతవరకు స్పష్టత లేదని ఎవరున్నా వెంటనే వారిని అరెస్ట్ చేయాలని మహిళా సంఘం నాయకులు గురమ్మ, రమాదేవిలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపైన జిల్లాలో దాడులు విపరీతంగా జరుగుతున్నాయని, అభం శుభం తెలియని చిన్న పిల్లలను చిదిమి వేస్తున్న వారిని త్వరగా విచారణ జరిపి ఉరి తీయాలని అన్నారు. సీపీఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ చదువుతున్న వైష్ణవిని ఆమె ఫ్రెండ్ లోకేష్ గండికోటకు తీసుకుపోయి తిరిగి వైష్ణవిని అక్కడ వదిలి లోకేష్ ఒకడు తిరిగి రావడం తరువాత ఆమె హత్య గావించడం జరిగిందని, ఆ హత్య ఎవరు చేశారనేది స్పష్టంగా ఇంతవరకు బయటికి రాలేదని, పోలీసులు ఎటువంటి రాజకీయాలకు లొంగకుండా ఆమెను చంపిన వారిని త్వరగా అరెస్ట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు లక్ష్మిదేవి, ఝాన్సీ రాణి, విజయకుమారి, కళావతి, మేరి, నీతిమ్మ, అన్నపూర్ణ వీరికి మద్దతుగా సీఐటీయూ కార్యదర్శి విజయ్‌కుమార్, సాల్వాల్, రాఘవ, నాగేంద్ర, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్స్ నియోజకవర్గ ఛైర్మెన్‌గా పూర్ణచంద్రరాజు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రైల్వేకోడూరు నియోజకవర్గ ఛైర్మెన్‌గా ఆర్ పూర్ణచంద్రరాజు ను జాతీయ ఛైర్మెన్ ప్రముఖ న్యాయవాది డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ నియమించారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు అందించిన హక్కులను కాపాడుకోవాల్సిన ప్రధాన భాద్యత మన అందరిపైన ఉందన్నారు. ఆర్టికల్ 14 ప్రకారం ఎవరూ కూడ కుల, మత, వర్గ, వర్ణ రాజకీయ లింగ వివక్ష చూపకుండా అందరినీ ఆప్యాయంగా పలకరించి సమానంగా చూడాలన్నారు. నియోజవర్గ ఛైర్మెన్ ఆర్ పూర్ణచంద్రరాజు మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి నియోజకవర్గ ఛైర్మెన్ భాద్యతలు అప్పగించినందుకు జాతీయ ఛైర్మెన్ కొప్పుల విజయ్ కుమార్ కు,తనకు పదవి రావడానికి సహకరించిన,కృషి చేసిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నియమ నిబంధనలకు లోబడి పని చేస్తానన్నారు. పేదలకు ఆన్యాయం జరిగితే సహించేది లేదన్నారు. అందరికీ అందుబాటులో ఉంటూ న్యాయం కోసం పోరాడుతానన్నారు.

సైన్స్ కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మైదుకూరు : దువ్వూరు కస్తూర్బా పాఠశాలలో 37 లక్షల నిధులతో నిర్మించిన సైన్స్ కంప్యూటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులు క్రమశిక్షణగా ఉండడం ఉపాధ్యాయులు చక్కటి చదువును చెప్పడం సంతోషంగా ఉంది. కడప జిల్లాకు 12 వస్తే నియోజకవర్గం నాలుగు మంజూరు చేపించడం జరిగింది. విద్యార్థులు ఈ దశ నుండే మంచి చదువులు చదువుకొని తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలి అన్నారు. పాఠశాలకు సిసి రోడ్డు, రక్షణ కాంపౌండ్ తదితర సౌకర్యాలను చేయాలని అధికారులకు చెప్పడం జరిగింది. పదవ తరగతి తరువాత బాలికలు ఇంటర్మీడియట్ కూడా ఇక్కడే చదివేందుకు సౌకర్యంగా కాలేజీని ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులు మీరు ఏ ఉన్నత స్థానంలో ఉన్న చదివిన స్కూల్ను మర్చిపోవద్దు. విద్యార్థి దశలో క్రమశిక్షణ భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమంలో దువ్వూరు టిడిపి మండలాధ్యక్షుడు బోరెడ్డి వెంకటరమణారెడ్డి, మిల్లు శీను, అందే శీను, రాంబాబు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మానవతా సంస్థకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - సుండుపల్లె : మానవతా సంస్థకు ఏటిగడ్డ రాచపల్లికు చెందిన యం. యువరాజు వారి తండ్రి స్వర్గీయ ఎం. కృష్ణంరాజు జ్ఞాపకార్థం మానవతా సంస్థ పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మానవతా సంస్థ చైర్మన్ మన్నమరెడ్డి గంగిరెడ్డికి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సభ్యులు రెడ్డయ్య రాజు, మానవతా మండల కోశాధికారి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల హెూల్ సేల్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

ఆయా దుకణాల్లో ఆకస్మిక తనిఖీలు చేసిన విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు

విశాలాంధ్ర-కడప : కడప మండలంలోని విత్తనాలు ,ఎరువులు మరియు పురుగుమందుల హెూల్ సేల్ దుకాణాల్లో మరియు ఎరువుల తయారీ కేంద్రాలలో విజిలెన్స్ ఎన్ ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ డిఎస్పీ పి. మల్లికార్జునరావు మరియు కర్నూల్ డిఆర్ సి ఏడీఏ సంగు వెంకటేశ్వర్లు గారు, టెక్నికల్ ఏవో ,జేడీఏ కార్యాలయం కడప ఎస్ గోవర్ధన్ కలసి స్థానిక మండల వ్యవసాయ అధికారి శ్రీ యస్. వి సురేష్ కుమార్ రెడ్డి సమక్షంలో ఆకస్మిక తనిఖీలు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ పి. మల్లికార్జున రావు ఆయా దుకాణాల్లో రిజిస్టర్లు తనిఖీ చేసి రికార్డులు సక్రమంగా రాసి ఉంచుకోవాలి. డీలర్లను హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన మరియు అనుమతి కలిగిన వాటిని మాత్రమే రైతులకు విక్రయించాలన్నారు. ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం అనుసరించి వ్యాపార లావాదేవీలు కొనసాగించాలన్నారు. డిబిటి మిషన్ ద్వారా రైతుల వివరాలు నమోదు చేసి రైతులకు ఎరువులు విక్రయించాలి అన్నారు. ఏడీ ఏ యస్. వెంకటేశ్వర్లు గారు దుకాణాల్లో ఉన్న స్టాక్ నిల్వలను పరిశీలించి ,పారం ఓ లు అనుమతి కలిగి ఉన్నాయా లేదా అలాగే కాలం చెల్లిన ఉత్పత్తులు ఏమైనా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. అలాగే సక్రమంగా రికార్డులు నిర్వహించని 32 లక్షల విలువగల ఎరువులకు స్టాప్ సేల్స్ ఇవ్వడం జరిగింది. రైతులకు అమ్మిన ప్రతి వాటికి నగదు బిల్లు అందించి డీలర్ దగ్గర కూడా ఒక బిల్లు ఉంచుకోవాలి అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన నిర్ణీత ధరలకు మాత్రమే ఉత్పత్తులను రైతులకు విక్రయించాలి అన్నారు. ప్రతి రోజు స్టాక్ బోర్డ్, ధరల పట్టిక ను అప్డేట్ చేసి ఉంచాలి అన్నారు. లైసెన్స్ లు లేకుండా వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా దుకాణాల డీలర్లు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యానికి పట్టుకొమ్మలు సిహెచ్‌ఓలు

విశాలాంధ్ర-కడప : గత 6 సంవత్సరాలుగా గ్రామీణ వైద్యానికి పట్టుకొమ్మలుగా నిలుస్తూ, జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాలు, సర్వేలు మొదలగు వాటితోపాటు నాణ్యమైన వైద్య సేవలు గ్రామీణ ప్రజానీకానికి అందిస్తూ విశేష సేవలు అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల రేషనలైజేషన్ పేరుతో ఉద్యోగాలు కుదించబోతున్నారు అనే వార్త తెలిసి ఉద్యోగులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. 2022 నుండి జీతభత్యాలు సకాలంలో అందక బకాయిలు పడిన జీతాలు కూడా కొన్ని నెలలుగా ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుంటే ఆ సమస్యలు పరిష్కరించాలని 27 రోజుల సమ్మె చేసినప్పుడు ప్రభుత్వం మరియు అధికారులు ఇచిన హామీ మేరకు సమస్యలు పరిస్కరించక పోగా, ఇప్పుడు రేషలైజేషన్ పేరుతో ఉద్యోగుల కుదింపు ఉంటుంది అనే వార్త తో రాష్ట్ర వ్యాప్తంగా సిహెచ్ ఓ లు మానసికంగా కుంగిపోయి, భవిష్యత్ ప్రశ్నార్థకంలో తీవ్ర మనస్తాపం చెందుతున్నారని, దయచేసి ఈ రేషనలైజేషన్ ప్రక్రియ అనేది లేకుండా ఉద్యోగాలు కొనసాగించి గ్రామీణ ఆరోగ్య బలోపేతం చేయడంలో మా సేవలు వినియోగించుకోవాలని కోరుతున్నామని ఏపీఎంసిఏ రాష్ట్ర సెక్రటరీ సందీప్ కుమార్ కడప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.నాగరాజు ను కలిసి వివరించారు.

బుగ్గవంక బ్రిడ్జి నిర్మించాలని జేసీకి కాంగ్రెస్ పార్టీ వినతి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడపలోని బుగ్గ వంకపై బ్రిడ్జిలను నిర్మించాలని కడప జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్, జేసీ అతిథి సింగ్‌కి కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి వినతిపత్రం సమర్పించారు. ప్రజల సౌకర్యార్థం ప్రతిరోజు 50వేల మంది నుంచి 60 వేల మందికి ఉపయోగపడే బ్రిడ్జిల నిర్మాణం తొందరగా పూర్తి చేయాలని కడప జిల్లా కలెక్టర్‌ను కోరడం జరిగింది. దీనికి ఇన్‌చార్జి కలెక్టర్ స్పందించి నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ పీర్, పులివెందుల నియోజకవర్గం కోఆర్డినేటర్ ధ్రువ కుమార్ రెడ్డి, ప్రొద్దుటూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇర్ఫాన్ మాజీ రాష్ట్ర కార్మిక సంఘం చైర్మన్ పుల్లయ్య, కార్మిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పై రోజ్ హుస్సేన్, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

సోయా బీన్ విత్తనాల పంపిణీ

విశాలాంధ్ర -ముద్దనూరు : మండలంలోని తిమ్మాపురామం గ్రామమంలో రైతు సేవా కేంద్రంలో ఉచిత సోయా బీన్ విత్తనాల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఏడీ ఏ వి.వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అనుసంధానముతో నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ -ఆయిల్ సీడ్స్ పథకం క్రింద విత్తనాలు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. సోయా బీన్ విత్తనాలను తీసుకుని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. మండల వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఉచితంగా కంది,మినుము జొన్న ,రాగి విత్తనాలను కూడా డీ క్రిష్ యాప్ ద్వారా పంపిణీ చేస్తామని అన్నారు. సోయా బీన్ విత్తనాలు తీసుకున్న రైతులు తప్పకుండా పంట సాగు చేసి పంట నమోదు చేసుకోవాలి అన్నారు.. ఈ కార్యక్రమంలోగ్రామ రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

పేదలను సంపన్నులను చేయడమే పి-4

జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకట పెద్దయ్య

విశాలాంధ్ర-రాజంపేట: ఆర్థికంగా ఎటువంటి ఆసరా లేని నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి ఆర్థిక చేయూతనందించి సమాజంలో తలెత్తుకునేలా, అందరితో సమానంగా సుసంపన్నులను చేయడమే పి-4 లక్ష్యమని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకట పెద్దయ్య తెలియజేశారు. బుధవారం మండల పరిధిలోని డి బి ఎస్ పల్లె అరుంధతి వాడలో ఊటుకూరు గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకట శ్రీకాంత్ ఆధ్వర్యంలో పి-4 ద్వారా గుర్తించబడిన నిరుపేదలైన కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు పి-4 నిపుణుల బృందం తో పాటు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకట పెద్దయ్య గ్రామాన్ని సందర్శించారు. గ్రామపంచాయతీ స్థాయిలో ఎంపిక చేయబడిన బంగారు కుటుంబాలను పరామర్శించి వారికి ప్రభుత్వంతోపాటు దత్తత తీసుకునే మార్గదర్శిల ద్వారా ఎలాంటి సహకారం అందించగలమనేది సమగ్ర విచారణ చేపట్టారు. రెవెన్యూ, డ్వాక్రా తదితర శాఖలను సమన్వయం చేసుకొని వారిని ఏ విధంగా ఆదుకోవాలో చర్చించి ఆయా శాఖల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్థిక కష్టాలకు చింతించాల్సిన అవసరం లేదని, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన పి.4 విధానంతో ప్రతి ఒక్కరూ బంగారు కుటుంబాలుగా అభివృద్ధి చెందుతారని లబ్ధిదారులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాద్, డిప్యూటీ తహసిల్దార్ లవన్న, వెలుగు సిసి విశ్వనాథ్, ఊటుకూరు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ చరణ్, డబ్ల్యూ ఈ ఏ బాలకృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సాయి అచ్యుత్, ఏ ఎన్ ఎం సుభాషిణి, సర్వేయర్ శ్రీనివాసులు, జి.ఎం.ఎస్.కె మోహన్ కుమారి, పి-4 సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

బస్టాప్ షెల్టర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా

విశాలాంధ్ర - ఖాజీపేట : మండల పరిధిలోని పుల్లూరు పంచాయతీలో గల పిడబ్ల్యు బంగ్లా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బస్టాప్ షెల్టర్‌ను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించారు. మైదుకూరు కడప మార్గమధ్యంలో ఖాజీపేట మండలం పుల్లూరు పంచాయతీ పిడబ్ల్యు బంగాళా వద్ద బస్సుల నిలుపుదలకు ప్రయాణికుల సౌకర్యార్థం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తన సొంత నిధులు దాదాపు 3 లక్షల రూపాయలు వెచ్చించి బస్టాప్ షెల్టర్ ఏర్పాటు చేయించడంతోపాటు సోమవారం తనే స్వయంగా బస్టాప్ షెల్టర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుల్లూరు, పత్తూరు పంచాయతీల పరిసర గ్రామాల ప్రజలకు ఈ బస్టాప్ షెల్టర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. బస్సుల రాకపోకల సమయంలో ప్రయాణికులు రోడ్లపై నిలబడకుండా బస్ స్టాప్ షెల్టర్ నందు వేచి ఉండవలెనని పేర్కొన్నారు. ప్రయాణికులు బస్టాప్ షెల్టర్ నందు వేచి ఉండడం వలన ప్రమాదాల బారిన పడకుండా నివారించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర, క్లస్టర్ ఇంచార్జి నంద్యాల సుబ్బయ్య, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కేసి ఉపకాలువలో వ్యర్థాల తొలగింపు

విశాలాంధ్ర-చెన్నూరు: కేసి కెనాల్ ప్రధాన కాలువ నుండి చెన్నూరు నుండి ఓబులంపల్లి వరకు కేసి ఉపకాలవ వ్యర్థాలతో నిండి ఉన్నది. ఈ ఉపకాల్వను గత రెండు రోజుల నుండి కాలువలో వ్యర్థాలను తొలగిస్తున్నారు. ఈ ఉపకాల్వ నివాసాల నడుమ ఉన్నందున నివాసాల నుండి వచ్చే వ్యర్థాలను కాలువలో వేయడంతో దుర్గంధంగా తయారయింది. అలాగే చాలా కాలంగా పేరుకు పోయి ఉన్న వ్యర్థాలను ఎక్స్కేటర్ల ద్వారా పూర్తిగా తొలగిస్తున్నారు. అలాగే ఇరువైపులా మొక్కలు పేరుకుపోయి ఉండడంతో ఆ మొక్కలను కూడా తొలగిస్తున్నారు. కాలువలో వ్యర్థాలు తొలగించడం, మొక్కలు తీసివేయడం జరిగిందని రైతులు, ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

బాలికల హాస్టల్‌ను తనిఖీ

విశాలాంధ్ర-రాయచోటి: రామాపురం మండలంలోని నీలకంఠరావు పేట ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఎంపీడీవో జాషువా బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లోని స్టాక్ ను వంట శాలను డార్మెట్ రూములు బాత్రూంలను బాలికల హాజరు రికార్డులను మెనూ చార్టులను పరిశీలించి సంతృప్తి చేశారు. ప్రభుత్వం బాలికల విద్య వసతుల పట్ల ప్రత్యేక దృష్టి సారించిందని హాస్టల్లో బాలికలు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు. పాఠశాలకు వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు ఎవరైనా ఆగతాయిలు ఆడపిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారా అన్ని విషయాలపై వార్డెన్ దృష్టి సాధించాలని సూచించారు. పదవ తరగతి 100% ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలన్నారు. ఆయన వెంటవార్డెన్ అనుపమ హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

గోడ పోస్టర్లు ఆవిష్కరించిన శాసనసభ్యులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం నందు శ్రీవారి భక్తుల కోరిక మేరకు ప్రతి మాసంలో శుద్ధ ద్వాదశి రోజున శ్రీ మాతా గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మాస కళ్యాణ మహోత్సవములను నిర్వహించుటకు అనుజ్ఞతో తొలి మాస కళ్యాణ మహోత్సవం గోడ పోస్టర్లను మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా బుధవారం నాడు ఆవిష్కరించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, మండల సీనియర్ తెదేపా నేతలు నాయకులు యపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి,యల్లటూరు సాంబశివారెడ్డి,పూజ శివ తదితరులు పాల్గొన్నారు.

రైతుల జీవితాలతో చెలగాటమాడొద్దు

- ప్రభుత్వానికి ఎంపీ అవినాష్ రెడ్డి హెచ్చరిక

విశాలాంధ్ర-కడప: రైతుల జీవితాల తో చెలగాటమాడవద్దని నీటిపారుదల శాఖ అధికారులను కడప ఎంపీ అవినాష్ రెడ్డి హెచ్చరించారు. పులివెందుల పట్టణ పరిధిలోని నీటి పారుదల శాఖ కార్యాలయం వద్దకు ఆయన రైతులతో కలిసి బుధవారం వెళ్లారు. ఈ సందర్భంగా సాగునీరు అందించే విషయమై ఆయన అధికారులతో చర్చించారు. చిత్రావతి ప్రాజెక్టులో నీరు సమృద్ధిగా ఉన్నా ఎందుకు విడుదల చేయడం లేదని అధికారులను ప్రశ్నించారు. చిత్రావతిలో ఆరు టీఎంసీల నీళ్ల ఉండగా ఎర్రబండ్ల చెరువుకు ఎందుకు నీళ్ల వదలడం లేదని సూపరిండెంట్ ఇంజనీర్ చైతన్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎన్ని మార్లు నేను చెప్పిన అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. రైతులు కూడా సమస్యను విన్నవించుకున్నారని ఫలితం లేకుండా పోయిందన్నారు. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో నీరు సమృద్ధిగా ఉన్న చిన్న చిన్న సమస్యలతో నీరు వదలకపోవడం చాలా బాధాకరం అన్నారు. అధికారులు చేసే పొరపాటు వల్ల రైతులకు కోట్లల్లో నష్టం వస్తుందని అది గ్రహించాలన్నారు. రైతులు తమ తమ బోర్లలో నీరు తగ్గిపోవడంతో కొంతమంది రైతులు కొత్త బోర్లు వేసుకుంటూ ఉండడం, వారికి అయ్యే ఖర్చు చాటంత అవుతుందన్నారు. రైతులు అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటే ఈ కూటమి ప్రభుత్వానికి ఆనందమా అని అధికారులను నిలదీశారు. మరమత్తులో కూడా ప్రభుత్వము నిధులను కేటాయించకపోవడం సిగ్గుచేటని ఇలాంటి పరిస్థితిని నేను ఎన్నడూ చూడలేదన్నారు. ఇరిగేషన్ అధికారులు జవాబిస్తూ ఎర్రబెల్లి చెరువుకు భూమయ్య గారి పల్లెకు మీరు ఇవ్వకపోవడానికి మోటర్లు చెడిపోయి ఉన్నాయని వాటిని మరమ్మతు చేయించేందుకు సమయం పడుతుందన్నారు. దానికి ఎంపీ అవినాష్ రెడ్డి స్పందిస్తూ ప్రస్తుతానికి 750 హౌస్పర్, (2) 1000 హౌస్పర్(1) నేను సమకూర్చుస్తానని వెంటనే రైతులకు నీరు వచ్చేటట్లు చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పులివెందుల నియోజకవర్గాన్ని హబ్బుగా ఏర్పాటు చేస్తానని బీరాలు పలుకుతాడని, కానీ చేతల్లో మాత్రం చూపించరన్నారు. పులివెందుల నియోజవర్గంలో నీళ్లతో ఇంత అవస్థ పడుతుంటే రైతులు సమస్యను పరిష్కరించేందుకు కూటమి నాయకులు ప్రయత్నాలు కూడా చేయలేదని ఆయన అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు వెంటనే శ్రద్ధ వహించాలని లేనిపక్షంలో మీమీ ఆఫీసులో నందు ధర్నా చేయవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

ఘనంగా దర్గా స్వామి 95వ జయంతి దినోత్సవం

విశాలాంధ్ర-రాయచోటి: సద్గురు శ్రీ దర్గా స్వామి95వ జయంతి దినోత్సవం మండలంలోని నీలకంఠరావుపేట సమీపంలోని సాయినగర్ సాయి విద్యా మందిర్ ఆశ్రమంలో బుధవారం స్వామి పరిపూర్ణతరుడు పరబ్రహ్మ స్వరూపుడు పరమాత్ముడు దత్త స్వరూపుడు సమర్థ సద్గురు శ్రీ దర్గ స్వామీజీ జయంతి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యి సద్గురువు కృపాశీస్సులు పొందగలరని అన్నారు.

జనం కోసమే జనసేవాదళ్

- ఈ నెల 16, 17వ తేదీలలో జరుగు జనసేవాదళ్ శిక్షణా శిబిరం
- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్. నాగ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-బద్వేలు: బద్వేల్ నందు సిపిఐ జిల్లా మహాసభలు జరుగుతున్న సందర్భంగా నగరంలోని రాధాకృష్ణ కళ్యాణ మండపంలో 16,17వ తేదీలలో జరుగు జనసేవాదళ్ శిక్షణ శిబిరంను బుధవారం రెండు రోజుల పాటు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం జనసేవాదళ్ ను సుదీర్ఘ కాలంగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి గా పనిచేసిన అమరజీవి కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు గారు ఈ సంస్థ ప్రజాసేవ కోసం స్థాపించారు అని అప్పటి నుంచి అనేక దేశ ప్రజల సేవా లో ఉంది అని ప్రకృతి వైపరీత్యాలు తుఫాన్, భూకంపాలు సంభవించినపుడు జనసేవాదళ్ ముందుండి సేవలు అందించింది అని అలాగే సీపీఐ జాతీయ, రాష్ట్ర,జిల్లా, శాఖ మహాసభల సందర్భంగా ప్రత్యేక ఆకర్షణ గా జనసేవాదళ్ కార్యకర్తలు నిలుస్తారు అని తెలియచేశారు దానికోసం ఈ నెల 16, 17వ తేదీలలో రెండు రోజులపాటు జరిగే శిక్షణ శిబిరాన్ని లో పూర్తిస్థాయి తర్ఫీదు పొంది మరింత ప్రోత్సాహంగా సామాజిక రాజకీయ విభిన్న కోణాల నుండి జనం పై మతం కులం వర్గం భాష పేరుతో జరిగే దాడి ఎదుర్కోవడానికి జనసేవాదళ్ కార్యకర్తలుగా సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి వలరాజు, ఇన్స్ట్రక్టర్ మురళి సీపీఐ పట్టణ కార్యదర్శి బాలు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, సిపిఐ నాయకులు పివి రమణ, ఇమ్మానియేల్ పడిగే వెంకటరమణ బొజ్జ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

దాల్మియా ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ

విశాలాంధ్ర-మైలవరం: మండలంలోని చిన్న కొమెర్ల గ్రామంలో వున్నా దాల్మియా సిమెంట్ భారత్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ సామాజిక బాధ్యత విభాగం దాల్మియా భారత్ ఫౌండేషన్ దాని ప్రధాన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం, దాల్మియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ అండ్ స్కిల్ హార్నెస్సింగ్ ద్వారా గ్రామీణ భారత దేశంలో జీవితాలను మారుస్తోంది. మండలంలో వున్నా దిక్స స్థానిక యువతకు పరిశ్రమ-సంబంధిత నైపుణ్యాలను అందిస్తూ వారికి స్థిరమైన జీవనోపాధి, గౌరవం. స్వావలంబన కార్యక్రమాలు మొదలు పెట్టిందని సీఈఓ అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం సాయంత్రం దాల్మియా భారత్ లిమిటెడ్ సీఈఓ అశోక్ కుమార్ మాట్లాడుతూ కడపలోని దిక్స శిక్షణ కేంద్రంలో జనరల్ డ్యూటీ అసిస్టెంట్ (జీడిఏ) కోర్సులో చేరిన తర్వాత తన జీవితాన్ని మార్చుకున్న, వ్యవసాయ కుటుంబానికి చెందిన వివాహిత పోకుల ప్రసన్న దీనికి ఒక ఉదాహరణ అని తెలిపారు. అవసరమైన ఆరోగ్య సంరక్షణ నైపుణ్యాలతో ఆమె నెలకు రూ.15000 జీతంతో గాయత్రి గైనకాలజీ హాస్పిటల్లో ఉద్యోగం సంపాదించిందని హర్షం వ్యక్తం చేశారు. ఇది ఆమె కుటుంబానికి ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకురావడమే కాకుండా సమాజంలో ఆమెకు గౌరవాన్ని కూడా తెచ్చిపెట్టింది, ఇతర మహిళలు ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకోవటానికి ప్రేరణనిచ్చిందని పేర్కొన్నారు. ఇప్పటివరకు తమ కడప కేంద్రంలో ఆరోగ్య సంరక్షణ, విద్యుత్, కస్టమర్ రిలేషన్షిప్ మేనేజ్మెంట్ వంటి రంగాలలో 386మందికి పైగా యువతకు శిక్షణ ఇచ్చమని అన్నారు. "దాల్మియా భారత్ వద్ద, బలమైన, మరింత స్వావలంబన కలిగిన దేశాన్ని నిర్మించడానికి, ఆచరణాత్మక శిక్షణ ద్వారా నిజమైన అవకాశాలను సృష్టించడానికి మే ము కట్టుబడి ఉన్నామని అన్నారు. భారతదేశ యువతకు మద్దతు ఇవ్వడం పట్ల సంతోష ంగా ఉన్నామని వారి వృద్ధిలో పెట్టుబడి పెట్టడం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. దిక్స యొక్క నైపుణ్య శిక్షణ కార్యక్రమంలో భాగంగా కోర్సులు యన్ఎస్డిసీ మరియు సెక్టార్ స్కిల్ కౌన్సిల్అచే ధృవీకరించబడ్డ యని నాబార్డ్, బాష్, స్నీదర్ ఎలక్ట్రిక్ వంటి సంస్థలతో వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా బలోపేతం అవడం హర్షనియమన్నారు. చాలా మంది గ్రాడ్యుయేట్లు తమ సొంత వెంచర్లను కూడా ప్రారంభించి ఆర్థిక సంవత్సరం 2025లో 6925మంది యువతకు 20 కేంద్రాలలో శిక్షణ ఇవ్వబడిందని చాలామంది మూడు నెలల్లోనే ఉద్యోగాలు పొందడం లేదా వ్యాపారాలను ప్రారంభించడం జరిగిందన్నారు.

మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై శిక్షణ

విశాలాంధ్ర-లింగాల: లింగాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంపై వంట ఏజెన్సీ నిర్వాహకులకు, ఆయాలకు బుధవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పిల్లలకు వడ్డించే భోజనము నాణ్యత, రుచికరం, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారము ఎలా చేయాలి? పిల్లలతో ఎలా మసులుకోవాలి, వారికి ఎలా వడ్డించాలి వంట చేసే ప్రదేశాలను వంట పాత్రలను ఎంత శుభ్రంగా ఉంచుకోవాలి? మరి ముఖ్యంగా ప్రభుత్వం వారు అందజేసిన నాణ్యతలో ఎలాంటి ప్రమాణాలు పాటించాలనే, అనేక విషయాలు విషయాలను తెలియజేసి తగు సూచనలు ఇచ్చారు. ప్రతి పాఠశాలలో కూడా మంచి నాణ్యతతో కూడిన భోజనము వడ్డించేటట్లు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చారు. అలాగే ఆయాలకు కూడా పిల్లల మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచుకోవడంలో, తరగతి గదులను శుభ్రంగా ఉంచుకోవడంలో, పాఠశాల పరిసరాలను చక్కగా తీర్చిదిద్దుకోవడంలో తగు సూచనలు చేశారు. పాఠశాలలో ఉపయోగించే నీటి ట్యాంకులను తరచుగా శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ లాంటివి చల్లి పిల్లలకు రక్షిత మంచినీరు అందే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వం అందజేసిన "మరుగు దొడు, తరగతి గదులను శుభ్రం చేసే మెటీరియల్స్' అందజేశారు. .అలాగే వారి నుండి వచ్చిన పాఠశాలలోని అనేక సమస్యలను కూడా నోట్ చేసుకొని తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 బి రామకృష్ణయ్య, ఎమ్మార్సీ సిబ్బంది అన్ని పాఠశాలల సిసిహెచ్‌లు, ఆయాలు పాల్గొన్నారు.

బోరును ప్రారంభించిన మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు టిడిపి యువ నాయకుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి లక్కిరెడ్డిపల్లి మండల ఇన్చార్జ్ యనుమల మదన్ మోహన్‌లు బుధవారం అప్పకొండయ్యగారిపల్లె పంచాయతీలోని గంగనపల్లెలో నూతన బోరును ప్రారంభించారు. గతంలో ఇక్కడ ప్రజలు త్రాగు నీటి సమస్యతో ఎంతో ఇబ్బంది పడే వారిని గ్రామ ప్రజలు మండల ఇంచార్జ్ యనమల మదనమోహన్ తో తెలపగా మంత్రివర్యులు రాం ప్రసాద్ రెడ్డి, వారి సోదరుడు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నూతన బోరును వారి సహకారంతో ఇక్కడ వేపించి, తక్షణమే మోటర్ బిగించి గంగనపల్లి ప్రజల నీటి సమస్య తీర్చడం జరిగిందిని యువనాయకులు మండిపల్లి నిచ్చల్ నాగిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలతో పాటు గంగనపల్లి ప్రజలు పాల్గొన్నారు.

కృష్ణచైతన్య నర్సింగ్ అండ్ ఫార్మసీ కళాశాలలో వివాదం

సోషియల్ వెల్ఫేర్ డీడీ ఏకపక్ష విచారణ - ఖండించిన ఓ వర్గం సభ్యులు

విశాలాంధ్ర- మదనపల్లె : మదనపల్లె మండలం, గంగన్నగారి పల్లి నందు నిర్వహిస్తున్న కృష్ణ చైతన్య నర్సింగ్ అండ్ ఫార్మసీ కళాశాల యాజమాన్యం లోని ఇరువర్గాల మధ్య వివాదం తారాస్థాయికి చేరుకుంది. కళాశాల లో ఆదిపత్యం కోసం ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకుంటుండడంతో ఈ కళాశాల యాజమాన్యతీరు వివాదాస్పదంగా మారుతోంది. ఈ క్రమంలో కళాశాలలో తలెత్తిన వివాదంపై విచారణ చేపట్టేందుకు సోషియల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కృష్ణ బుధవారం కళశాలకు చేరుకున్నారు. ఈ సమయంలో కళాశాలలోని ఓ వర్గానికి చెందిన కృష్ణారెడ్డి ని మాత్రమే డీడీ విచారణకు అనుమతించారంటూ మరో వర్గం, సొసైటీ సభ్యులైన మల్లికార్జున రెడ్డి, గోపాల్ రెడ్డి, మోహన్‌రెడ్డి లు ఆరోపించారు. కళాశాల గేట్లు మూసేసి ఎవరినీ లోనికి అనుమతించకుండా డీడీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నుంచే ఫీజు రీ ఇంబర్స్ మెంట్ డబ్బులను కృష్ణారెడ్డి వర్గానికి చెందిన వారి ఖాతాలకు జమ చేసేలా డీడీ ప్రయత్నిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో ఇదే డీడీ ఏకపక్షంగా వ్యవహరిం చడంతో తాము ఆయనపై హైకోర్టులో కేసు కూడా వేశామన్నారు. గతంలో పలుమార్లు ఇన్స్ పెక్షన్స్ జరిగిన సమయంలో సొసైటీ లోని ఇరువర్గాలకు చెందిన సభ్యుల సమక్షంలో జరిగే వని, ఇప్పుడు మాత్రం ఎందుకు ఏకపక్షంగా నిర్వహిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. దీనిపై న్యాయ విచారణ కు డిమాండ్ చేశారు. కాగా సోషియల్ వెల్ఫేర్ డీడీ మీడియా ను సైతం అనుమతించకపోవడంతో కళాశాలలో ఏమి మతలబు జరుగుతోందోనన్న మీమాంశ నెలకొంది.

పంచాయతీ కార్మికుల సేవలు అమోఘం :సర్పంచ్

విశాలాంధ్ర - పీలేరు : పంచాయతీ కార్మికుల సేవలు అమూల్యం అని పీలేరు సర్పంచ్ ఎస్.హబీబ్ భాషా అన్నారు. బుధవారం పంచా యతీ కార్యాలయంలో కార్మికులతో కలసి నమస్తే సఫాయి కర్మచారి కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచా యతీ కార్మికుల చేస్తున్నటువంటి పారిశుద్ధ్య పనులను వెలకట్టలేమని అభివర్ణించారు. ఈ పరిస్థితుల్లో కార్మికులను గౌరవించడం వారితో మర్యాదపూర్వకంగా మెలగడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని అన్నారు. అనంతరం పంచాయతీ ఆధ్వర్యంలో కార్మికులకు టవల్స్, మాస్కులు, చేతులకు గ్లౌజులను ఈఓఆర్డి లతీఫ్ ఖాన్, వార్డు సభ్యులతో కలసి పంపిణీ చేశారు.

ఎరువులు దుకాణాల్లో తనిఖీలు

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు పట్టణంలోని ఎరువుల దుకాణాల్లో తిరుపతి విజిలెన్స్ వారు విస్తృతంగా తనిఖీలను నిర్వహించారు ఈ తనిఖీల్లో భాగంగా పట్టణంలోని శ్రీనివాస ఫెర్టిలైజర్ దుకాణంలో సీఎంఎస్ కాల్షియం మెగ్నీషియం సల్ఫేట్ గ్రీన్ స్టార్ కంపెనీ కి సంబంధించి 130 బ్యాగులు 6.5 మెట్రిక్ టన్నుల గోదాము నిల్వకు అమ్మకాల నిలుపుదలను చేశారు.జే టి ఆర్ అగ్రో హై హీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ దుకాణంలో 30.5 లీటర్ల పురుగుమందులు 36,055 విలువ గల ఉత్పత్తులకు అమ్మకాల నిలుపుదల చేశారు.సరైన పత్రాలు లేనందున అమ్మకాల నిలుపుదలను పూర్తిగా నిలిపివేయడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా సి వై చంద్రశేఖర్ మాట్లాడుతూ డీలర్లు పురుగుల మందులు ఎరువులు విత్తనాలు నాణ్యమైనవి విక్రయించాలని అమ్మాలని ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా అమ్మినచో కఠినమైన చర్యలు తప్పవని సూచించారు. తనిఖీల్లో కళ్యాణదుర్గం ఏ డి ఏ వివిన్ ఎల్లప్ప రాయచోటి టిఏ పవన్ పీలేరు మండల వ్యవసాయ అధికారిని ఓ రమాదేవి ఏఇఓ నజీర్ పాల్గొన్నారు

పి-4 ద్వారా దీర్ఘకాలిక ఫలితాలు:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన నుండి పుట్టిన పి-4 కార్యక్రమం దీర్ఘకాలిక ఫలితాలు ఇవ్వబోతోందని, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. బుధవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మదనపల్లి, రాజంపేట సబ్ కలెక్టర్లు మేఘా స్వరూప్, నైడియా దేవి, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, సిపిఓ వెంకట్,డిపిఓ రాధమ్మ, నియోజకవర్గ ప్రత్యేక అధికారుల తో విజన్-2047లో భాగంగా పి-4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) తదితర అంశాలపై, సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047లో భాగంగా ముఖ్యమంత్రి 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రాన్ని సాధించడమే లక్ష్యంగా పి-4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. అన్నమయ్య జిల్లా జిడిపిలో 23వ స్థానంలో ఉన్న ప్రాంతమని పి-4 ప్రోగ్రాం ఈ జిల్లాకు చాలా ఉపయోగకరమని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చైర్మన్ గా, ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ అధికారులుగా ఉంటారని, జిల్లా స్థాయిలో ఇంచార్జ్ మంత్రి చైర్మన్ గా, పార్లమెంటు సభ్యులు వైస్ చైర్మన్ గా, జిల్లా కలెక్టర్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఉంటారని,రాష్ట్ర లైన్ డిపార్ట్మెంట్ లలో లైన్ విభాగాలు జిల్లా %డ% రాష్ట్ర శాఖ నిర్దిష్ట డేటాను సమన్వయం, సమీక్ష కోసం తుది నిర్ణయం తీసుకుంటాయి. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లి, రాజంపేట సబ్ కలెక్టర్ లు మేఘ స్వరూప్, నైడియా దేవి, ఆర్డీవో ఏ శ్రీనివాస్, సిపిఓ,డిపిఓ రాధమ్మ,వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, యూనిట్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిట్స్ లోనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్స్

విశాలాంధ్ర-రాయచోటి: అనంతపురం జేఎన్టీయూ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో అన్ని కోర్సులు కంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్స్ కు డిమాండ్ అధికంగా ఉంది. అన్నమయ్య జిల్లా రామాపురం మండలం బండపల్లి సమీపంలో ఉన్న భాస్కర్ ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సు ఉన్నట్లు కళాశాల చైర్మన్ భాస్కర్ తెలిపారు. ఈ కళాశాలలో 60 సీట్లు కేటాయించినప్పటికీ మరో 60 సీట్లు మేనేజ్మెంట్ కోట కింద అడ్మిషన్ చేస్తున్నామని అన్నారు. అన్నమయ్య జిల్లాలో ఈ కోర్స్ కేవలం బిట్స్ కళాశాలలోనే ఉండడంతో ఈ కోర్స్ కు అధికంగా డిమాండ్ ఉంది. మెట్రో ప్రాంతాలైన విజయవాడ, చెన్నై, హైదరాబాద్, ఢిల్లీ, బెంగళూరు తదితర పట్టణాలలో ఏఐ కోర్సులు ఉన్నాయి ప్రస్తుతం రాయచోటి సమీపంలోనే బిట్స్ కళాశాలలో ఉండడం సంతోష్ దాయకమని అన్నారు. ఈ కళాశాలలో మధ్యతరగతి విద్యార్థులకు ఈ కళాశాలలో ఫీజులు కూడా అనుకూలంగా ఉంటాయని ఆయన అన్నారు. బిట్స్ కళాశాల విద్యా సంస్థకు 60 సీట్లు మాత్రమే ఉండగా ప్రభుత్వంతో సంప్రదించి మరో మేనేజ్మెంట్ కోట కింద మరో 60 సీట్లు కావాలని కోరినట్లు తెలిపారు. 2025-26 విద్య సంవత్సరానికి అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు.బీటెక్ లో కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ కోర్సులు ఉండగా ఏఐకి భారి డిమాండ్ ఉందన్నారు. ఏఐ కోర్స్ నిత్యజీవితంలో సాంకేతిక పరంగా ఉపాధి ఉద్యోగాలకు డిమాండ్ ఉందని తెలిపారు.

సుపరిపాలన చంద్రబాబునాయుడు కే సాధ్యం

చైర్మెన్ ముక్కా రూపానందరెడ్డి

విశాలాంధ్ర- రైల్వేకోడూరు: ఆంధ్రప్రదేశ్ లో సుపరిపాలన అందించే సామర్థ్యం ఒక్క చంద్రబాబునాయుడు కే సాధ్యం అని కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి పేర్కొన్నారు.సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం కె బుడుగుంటపల్లి గ్రామపంచాయతీ జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చుతామన్నారు.మీకు అందరికీ అండగా ఉంటాం అధైర్యపడవద్దు అని భరోసా ఇచ్చారు.కె బుడుగుంటపల్లి గ్రామపంచాయతీ అబివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మలిశెట్టి మురళీధర్ గౌడ్, బత్తిన వేణుగోపాల్ రెడ్డి,సూరపురాజు సుబ్బరాజు, యామల సిద్దేశ్వర, తిరుపతి శేఖర్, కొలవల సుబ్బరామిరెడ్డి, మాజీ ఎంపిటిసి వల్లెపు భారతి సంగరాజు రవికుమార్ రాజు, గంగరాజు పుష్పలత,తల్లెం రమణారెడ్డి,పందేటి వెంకట రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాతో భరోసా

బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ రమాదేవి

విశాలాంధ్ర - వీరబల్లి : బ్యాంకులో ఖాతా ఉంటే బహుళ ప్రయోజనాలు సమకూరతాయని బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ రమాదేవి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎస్డికెఆర్ డిగ్రీ పీజి కళాశాలలో కేంద్ర ప్రభుత్వ గ్రామ స్థాయి జనసురక్ష పథకాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా చాలా మంది పథకాలను సద్వినియోగం చేసుకోలేక పోతున్నారని వారు బ్యాంకు అకౌంట్ వల్ల ఉపయోగపడే ప్రయోజనాలు గురించి అవగాహన కల్పించడానికే డిగ్రీ కళాశాలలో క్యాంపు నిర్వహించామని అన్నారు. ప్రధాన మంత్రి జీవన జ్యోతి పథకం ఏటా 436 రూపాయలు చెల్లిస్తే 2లక్షల వరకు జీవిత భీమా సౌకర్యం వర్తిస్తుందని, వయస్సు 18నుండి 50సంవత్సరాల లోపు ఉండాలన్నారు. ఏటా 20 రూపాయలు చెల్లిస్తే 2లక్షల వరకు ప్రమాదబీమా వర్తిస్తుందని వయస్సు 18నుండి 70సంవత్సరాల లోపు ఉండాలని తెలిపారు. సిఎఫ్ఎల్ కౌన్సిలర్ చంద్ర మాట్లాడుతు అటల్ పెన్షన్ పథకం 18నుండి 40సంవత్సరాల వయస్సు గల వారికి వర్తిస్తుంది. వయస్సును బట్టి ప్రీమియం నిర్ధారిస్తారని తెలిపారు. విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి మాట్లాడుతు డిజిటల్ లావాదీవీలు, సైబర్ క్రైమ్ పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది గీత,రమణ, లక్ష్మణ్, శ్రీను, శ్రీహరి పాల్గొన్నారు.

మండల ఉపాధ్యక్షునిగా కేతంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఏకగ్రీవం

విశాలాంధ్ర-సంబేపల్లె: సంబేపల్లె మండల ఉపాధ్యక్షుడిగా కేతంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు లక్ష్మీప్రసాద్ ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో భారీ బందోబస్తు నడుమ మండల ఉపాధ్యక్ష ఏన్నిక 1 జరిగింది. కట్టుదిట్టంగా ఏన్నికల అధికారులు ఏన్నికలు నిర్వహించారు. గున్నికుంట్ల ఎంపిటిసి కేతంరేడ్డి శ్రీధర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఏన్నికైనట్లు అధికారులు దృవీకరించారు. ఈ ఎన్నికలకు నారాయణరెడ్డిపల్లి ఎంపిటిసి డేరంగుల రాజకుమారి రౌతుకుంట ఎంపిటిసి వుడేం చిన్న భద్రయ్య, నాగిరెడ్డిగారిపల్లి ఎంపిటిసి గుండ్లూరు రమాదేవి, శెట్టిపల్లి ఎంపిటిసి మూడే సీతమ్మ, గున్నికుంట్ల ఎంపిటిసి కేతంరేడ్డి శ్రీధర్ రెడ్డి, దుద్యాల ఎంపిటిసి మీసాల భాగ్యమ్మలు హాజరుకాగా దేవపట్ల ఎంపిటిసి ఆవుల నాగశ్రీ లక్ష్మీ, ప్రకాష్ నగర్ కాలనీ ఎంపిటిసి కేతంరేడ్డి వరలక్ష్మి, సోమవరం ఎంపిటిసి పోతురి రవీంద్ర నాయుడు, సదిపిరాళ్ళపల్లి ఎంపిటిసి గోర్ల హరిత, అడవికమ్మపల్లి ఎంపిటిసి యాట రామరాజు గైర్హాజరయ్యారు. 11 మందిలో 6 మంది ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు. కోరం ఉండటంతో నాగిరెడ్డిగారిపల్లి ఎంపిటిసి గూండ్లూరి రమాదేవి ప్రతిపాదన మేరకు గున్నికుంట్ల ఎంపిటిసి శ్రీధర్ రెడ్డి పోటీలో నిలిచారు. దుద్యాల ఎంపిటిసి మీసాల భాగ్యమ్మ, నారాయణరెడ్డిపల్లి ఎంపిటిసి డేరంగుల రాజకుమారిలు బలపరిచారు. మరోకరు పోటి చేసేందుకు ఎవ్వరు ముందుకు రాకపోవడంతో శ్రీధర్ రెడ్డిను వైస్ ఎంపిపిగా ఏన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన వైసిపినాయకులకు ఎంపీటీసీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర -రాజంపేట: మండల పరిధిలోని కొండ్లోపల్లె ప్రాథమిక పాఠశాలలో గత ఎనిమిది సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా సేవలందించిన సోమశేఖర్, రెండేళ్లపాటు విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, చాంద్ భాషా,లు బదిలీ ద్వారా వేరే పాఠశాలకు వెళుతుండడంతో బుధవారం వారికి ఊటుకూరు ఎంపీటీసీ నాగ చంద్రశేఖర్ రెడ్డి, రఘునాథ్, వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు సోమశేఖర్, సుబ్బారెడ్డి, చాంద్ భాషా, లను విద్యార్థులు, గ్రామ ప్రజలు ఎన్నటికీ మరువలేరని అన్నారు. అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి విద్యార్థులు, గ్రామ ప్రజలకు రుచికరమైన భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ ఎం.నరసింహులు, అంగన్వాడి కార్యకర్త స్వర్ణలత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

విశాలాంధ్ర - నందలూరు: రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ నిర్వహిస్తున్న వ్యాధి నివారణ కార్యక్రమాలలో అత్యంత ప్రమాదకరమైన లంపి స్కిన్ (ఆవులలో ముద్ద చర్మ) వ్యాధి నిరోధక టీకాలు నందలూరు పంచాయతీ ఈదరపల్లి గ్రామంలో ఆవులకు బుధవారం వేయడం జరిగిందని మండల పశు వైద్యాధికారి మాధవి లత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీకాలు వేయడం వల్ల ముఖ్యంగా ఆవులు వ్యాధి బారిన పడకుండా కాపాడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో విఏ సుదర్శన్ రెడ్డి, ఏ హెచ్ ఏ లు జాహ్నవి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్

విశాలాంధ్ర- మదనపల్లి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు రాయచోటి పరిశీలకులు పఠాన్ ఖాదర్ ఖాన్ అయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా నాకు రాష్ట్ర హజ్ కమిటీలో మరియు రాయచోటి పరిశీల కులుగా నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపటం జరిగింది ఈ సందర్భంగా, ఆయన మాట్లాడుతూ ముస్లిం సమాజానికి తగిన రీతిలో న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. మైనారిటీ సంక్షేమం పట్ల ఆయన చూపిన శ్రద్ధ అభినందించారు

త్రోబాల్, ఉడ్ బాల్ పోటీలకు ఎంపికైన శ్రీజ్ఞానాంబిక విద్యార్థులు

విశాలాంధ్ర-మదనపల్లె: విదేశాల్లో నిర్వహించనున్న త్రోబాల్, ఉడ్ బాల్ పోటీలకు మదనపల్లె పట్టణం శ్రీజ్ఞానాంబిక డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల కరెస్పాండెంట్ ఆర్. గురుప్రసాద్ తెలిపారు. కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత నెల మహారాష్ట్రలోని నాగపూర్లో నిర్వహించిన జాతీయస్థాయి ఉడ్బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన తమ కళాశాల విద్యార్థులు సతీష్ పురుషుల విభాగంలో, జానకమ్మ మహిళల విభాగంలో జాతీయ జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. వీరిద్దరు వచ్చే నెల ఇండోనేషియాలో నిర్వహించనున్న అంతర్జాతీయ ఉడ్బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. అలాగే చెన్నైలో నిర్వహించిన జాతీయస్థాయి త్రోబాల్ పోటీల్లో ప్రతిభ చూపిన తమ కళాశాల విద్యార్థి పురుషోత్తం కూడా జాతీయ త్రోబాల్ జట్టుకు ఎం పికయ్యాడన్నారు. వచ్చే నెల శ్రీలంకలో నిర్వహించనున్న అంతర్జాతీయ త్రోబాల్ పోటీల్లో పురుషోత్తం దేశ జట్టు తరపున పాల్గొననున్నారన్నారు. ముగ్గురు క్రీడాకారులకు విదేశాలకు వెళ్లి రావడానికి ఒక్కొక్కరికి రూ.50వేలు చొప్పున రూ.150లక్షల నగదును కళాశాల తరపున అం దిచామన్నారు. జాతీయ జట్టులకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ రమాదేవి, పీడీ శరత్, పీఈటీ జగదీష్ అభినందించారు.

యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికే సర్టిఫికెట్ కోర్స్

పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ

విశాలాంధ్ర-మదనపల్లె : యువతలో నైపుణ్యాలని పెంపొందించడం కోసం యూనిసెఫ్ డిజిటల్ ప్రోడక్టివిటీ, ఆర్టిఫిషల్ ఇంటిలిజెంటుపై యూత్ స్కిల్ సహకారంతో సర్టిఫికెట్ కోర్స్ ను పోర్డు సంస్థ ఆద్వర్యంలో అందజేయడం జరుగుతోందని సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ తెలిపారు. బుధవారం స్థానిక జ్ఞానాంబికా కళాశాలలో పోర్డ్ సంస్థ ఆదర్వంలో యూనిసెఫ్ ద్వారా డిజిటల్ ప్రోడక్టివిటీ, ఆర్టిఫిషల్ ఇంటిలిజెంట్ గురించి, విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపోందించేందుకు సర్టిఫికెట్ కోర్సుపై అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమానికి సుమారు 1,100 మంది విద్యార్థులు హాజరయ్యారు.ఇప్పటికే విశ్వం కళాశాల, శ్రీనివాస డిగ్రీ కాలేజీ, కృష్ణారెడ్డి సిద్దార్థ కాలేజీ, డిజిటల్ సర్టిఫికెట్ కోర్స్ పై శిక్షణ ఇచ్చామన్నారు. విల్ ప్లానింగ్ పై 10 వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని అన్నమయ్య జిల్లాస్థాయిలో ప్రణాళిక రూపొందిస్తున్నామని లలితమ్మ పేర్కొన్నారు. ఈ శిక్షణ వలన విద్యార్థుల్లో జ్ఞానం పెంపొందడంతో పాటు, జాబ్స్ ఇంటర్వ్యూలకి వెళ్ళినపుడు ఇ సర్టిఫికెట్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోర్డ్ సంస్థ సిబ్బంది హేమంత్ కుమార్, సుభాషిణి, అల్తాఫ్, జలజాక్షి, జయలక్ష్మి, నరసింహులు పాల్గొన్నారు.

మునిసిపాలిటీకి కూటమి ప్రభుత్వం నుండి నిధులు రాలేదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటినుండి ఇంతవరకు కడప నగరపాలక సంస్థకు అభివృద్ధి నిధులు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని నగరపాలక సంస్థలో సొమ్మొకరిది సోకు మరొకరిదిల కడపలో జరుగుతోందని కడప నగర మేయర్ కె.సురేష్ బాబు, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాషా,ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డిలు అన్నారు. బుధవారం కడప నగరంలో 15 ఫైనాన్స్ వర్క్స్ భూమి పూజ కార్యక్రమం నగరంలోని 29. వడివిజన్ డిష్ జిలాని, 26 వ డివిజన్ త్యాగరాజు, 27 వ డివిజన్ జహీర్, 35 వ డివిజన్ షంషీర్, 34 వ డివిజన్ అలీ అక్బర్, 33 వ డివిజన్ గౌస్ బాషా (చాక్లెట్), 36 వ డివిజన్ రఫీ, 38 డివిజన్ మక్బూల్ బాషా, 37 వ డివిజన్ సమ్మెట వాణి, సమ్మెట బసవరాజ్, 39 వ డివిజన్ షేక్ పీరూల్లా, 47 వ డివిజన్ పాకా సురేష్, 31 డివిజన్ అజ్మతుల్లా, 30 డివిజన్ షఫీ ల ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి కూడా నిధులు తీసుకురాలేదని అన్నారు. అభివృద్ధి జరిగిందంటే గత వైయస్ రాజశేఖర్ రెడ్డి, తరువాత జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే నగరం అన్ని విధాల అభివృద్ధి చెందిందని అన్నారు. నగరం అభివృద్ధి చెందేందుకు జనరల్ బాడీ సమావేశంలో కార్పొరేటర్లు అందరం కలిసి 15 వ ఫైనాన్స్ సంబంధించి తీర్మానం చేసినప్పటికీ తీర్మానాన్ని ప్రభుత్వానికి పంపకుండా నిలబెట్టిన ఘనత వారికే దక్కుతుందన్నారు. మేము లీగల్ గా వెళ్లిన తరువాత ఆమోదం తెలిపినట్లు వారు తెలిపారు. నగరం లో బుడ్డాయిపల్లి పకీరుపల్లి దొంగల చెరువు గురువు రెడ్డి కుంట ఇలా చుట్టుపక్కల చెరువులు ఉన్నందువలన నగరంలో చిన్నపాటి వర్షానికి రోడ్లపై నీరు చేరుతున్నాయి ప్రజలకు సౌకర్యంగా ఉండేందుకు నగరంలో స్ట్రాం వాటర్ డ్రైన్ ఏర్పాటు చేశామని తెలిపారు. s య చంద్రారెడ్డి, రామ మోహన్ రెడ్డి, రవిచంద్ర, మదన్మోహన్ రెడ్డి, గుంటి నాగేంద్ర, కిరణ్ చెన్నై, దాసరి శివ, ఓ బాలకొండయ్య, పవర్ అల్తాఫ్, కెసిఆర్ కన్స్ట్రక్షన్ సుధాకర్ రెడ్డి, రామచంద్రయ్య, రామలక్ష్మణ రెడ్డి, జమీల్, బండి ప్రసాద్, వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మదనపల్లికు ఎస్సీ కమిషన్ చైర్మన్ పర్యటన

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి బుద్దుని కొండలో జరిగిన అమానుష సంఘటనపై పోలీసుల వైఫల్యాలు, అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యా సాగర్ నాయుడు తీసుకున్న అనాలోచిత నిర్ణయాల పట్ల నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్‌ని మదనపల్లి ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు చందు కలవడం జరిగింది. ఎస్సీ కమిషన్ చైర్మన్ మదనపల్లిలో జరుగుతున్న పరిణామాలపై స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ భాష గారికి ఫోన్లో మాట్లాడి తగు వివరణ తెలుసుకొని త్వరలో మదనపల్లికి వస్తున్నట్లు తెలియజేశారు. ఈనెల 28 మదనపల్లిలో జరుగు అతిపెద్ద చలో మదనపల్లి కార్యక్రమానికి ఎస్సీ కమిషన్ చైర్మన్ తో పాటు, హోంశాఖ మంత్రి కార్యాలయానికి, మరియు డీజీపీ కార్యాలయంనకు మదనపల్లి పోలీసులు మరియు జరుగుతున్న పరిణామాలపై ఫిర్యాదు చేసామన్నారు. ఈనెల 28న చలో మదనపల్లి కార్యక్రమానికి విజయవాడలోని బుద్ధిస్టులు ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాలను ఆహ్వానిస్తున్నట్లు వీరు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు పాల్గొన్నారు.

సంకరజాతి పశువులకు టీకాలు తప్పనిసరి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : సంకరజాతి పశువులకు తైలేరియా వ్యాధి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తగా టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశు సంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ మాల కొండయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని దిన్నెపాడు నరసింహారాజు గారి పల్లి వడ్డేపల్లి గ్రామాలలో సంకరజాతి పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ ముఖ్యంగా తైలేరియా వ్యాధి అనగా పశువులకు పిడుదులు ఎక్కువగా వస్తాయని దీంతో పశువు విడుదల వల్ల రక్తహీనత కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటాయన్నారు. అంతేకాకుండా మూడు నెలలు పైబడిన దూడలకు పెద్ద పశువులకు ఈ టీకాలు తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ బెనర్జీ, పశువర్ధక శాఖ అధికారి డాక్టర్ మహేష్, డాక్టర్ మధుసూదన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ సేవలను సద్వినియోగం చేసుకోండి

కమిషనర్ శేషఫణి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : యర్రగుంట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ శేషఫణి అన్నారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో అధికారులు ప్రజలకు "నమస్తే" పథకం గురించి బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ సేవలను మెకనైజ్డ్ పద్ధతిలో ఎలా అందిస్తున్నామో ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛత, ప్రజారోగ్యం కోసం ఇంటింటికి మెకానికల్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ సేవలు అందుబాటులోకి తెచ్చాం. ప్రతి ట్రిప్‌కు కేవలం రూ.1500/- మాత్రమే వసూలు చేయబడుతుంది. మానవ జీవితాన్ని ప్రమాదంలోకి నెట్టి శుభ్రపరిచే పాత పద్ధతులకు ఇక ముగింపు పలికే విధంగా ఈ కార్యక్రమం రూపొందించబడింది అని పేర్కొన్నారు. ప్రజలు ఈ సేవల గురించి మరిన్ని వివరాల కోసం శానిటరీ ఇన్‌స్పెక్టర్ 8897438395, ఎన్విరాన్మెంటల్ ఏఈ 9100803060 నెంబర్లపై సంప్రదించవచ్చు అని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇంచార్జ్ రమేష్, ఎన్విరాన్మెంటల్ ఏఈ మునీశ్వర్ రెడ్డి, వార్డు శానిటేషన్, ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో మౌలిక వసతులను కల్పిస్తాం

విశాలాంధ్ర-సంబేపల్లె:గురుకుల పాఠశాల విద్యార్థులకు మౌలిక వసతులను కల్పించి సౌకర్యాలు కల్పిస్తామని, విద్యార్థులు చక్కగా చదువుకొని ఉజ్వల భవిష్యత్ సాధించాలని తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి తెలిపారు. బుధవారం రాత్రి దేవపట్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ చేపట్టారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. . ప్రతి విద్యార్థి కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవా లన్నారు. గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని చదవాలన్నారు. విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించారు. వెనుకబడిన ప్రతి సబ్జెక్టులను మెలకువలు నేర్పించి మంచి మార్కులు సాధించేలా చూడాలన్నారు. విద్యార్థుల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు.

రైతులకు వాతావరణ భీమా గడువు పెంచాలి

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్రంలోని రైతులకు వాతావరణ బీమా గడువును ఆగస్టు 15 వరకు పెంచాలని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి బుధవారం అన్నమయ్య జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. అన్నమయ్య జిల్లాలో ఎటుచూసినా కరవు వీలయతాండవం చేస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించలేదని ఆయన ఆరోపించారు. వర్షాలు సక్రమంగా లేక రైతులు పెట్టిన అరా కొర పంటలు ఎండిపోతుండగా పండిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతాంగం సతమతమవుతుందని ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు పొలాలపై పరిశీలించి నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం అందించాలని, అలాగే పూర్తి సబ్సిడీతో రైతులకు ఎరువులు విత్తనాలు సరఫరా చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ఆర్థిక సాయం ఈ నెల ఆఖరి లోపల అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాపురం మండల శాఖ అధ్యక్షులు నవీన్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి షబ్బీర్, ఉపాధ్యక్షుడు ఆఫీస్ పాల్గొన్నారు.

గాలివీడు యువతికి డాక్టరేట్

విశాలాంధ్ర-గాలివీడు: యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్ ఉర్ధూ విభాగంలో పరిశోధన విద్యార్థిని నాజియాకు పీహెచ్‌డీలో డాక్టరేట్ ప్రధానం చేసినట్లు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. నాజియా గాలివీడు పట్టణం పెద్దూరులో నివాసం వుంటున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.అమానుల్లా ఎంబీ పర్యవేక్షణలో జరిగిన వైవావోస్‌లో ఈ డాక్టరేట్‌ను అందుకున్నట్లు తెలిపారు. దక్షిణ భారత మహిళా సాహిత్యంలో హాస్యం-వ్యంగ్యం అనే అంశంపై ఆమె తన సిద్ధాంత గ్రంథం సమర్పించారు. ఎక్స్‌ట్రనల్ ఎగ్జామినర్‌గా డా.నౌషాద్ హుస్సేన్ వ్యవహరించారు. డాక్టరేట్‌ను పొందిన నాజియాను పలువురు స్థానికులు ప్రశంశించగా, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నర్రెడ్డి సాంబశివారెడ్డిని పరామర్శించిన తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: వీరపునాయినిపల్లె మండలం గడ్డంవారిపల్లెకు చెందిన నర్రెడ్డి సాంబశివా రెడ్డి ఇటీవలేనే హైదరాబాద్‌లో ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకొని ఇంటికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, బాబా సాంబశివా రెడ్డిని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

మారుతునన్న వివాహాల సంప్రదాయాలు

- మ్యారేజీ బ్యూరోలకే అధిక ప్రాధాన్యత
- ఆడంబరంగా ఖర్చులు
- ఈవెంట్లుగా మారిన పెళ్లిళ్లు

వివాహానికి మనదేశంలో ఎంతో గొప్ప స్థానం ఉంది. ఇద్దరి మనుషులను , రెండు జీవితాలను , రెండు కుటుంబాలను , కలిపే ఉత్సవంగా అందరికీ సంతోషం పంచేదిగా వివాహం ప్రత్యేకతను సంతరించుకుంది. జీవితంలో ఒకసారే జరిగే మరుపురాని ఘట్టం వివాహం. దీని జీవితాంతం తీయని జ్ఞాపకంగా నిలుపుకోవాలని ప్రతి కుటుంబం భావిస్తుంది. అందులో భాగంగా నెల రోజులు ముందు నుంచి బంధుమిత్రులు ,గ్రామస్తులకు విషయం తెలిపేవారు వారి సహకారంతో పిండివంటలు వివాహానికి కావలసిన సామాగ్రి సమకూర్చు కోవడం , ఇంటిని తీర్చిదిద్దుకోవడం ఇలా ఎన్నో కార్యక్రమాలలో పరిసర ప్రాంతాల వారందరికీ భాగస్వామ్యం కల్పించి ఆత్మీయత, అనుబంధా లను పంచుకునే వారు ఆ పద్ధతి నేడు మారింది.

- విశాలాంధ్ర-సింహాద్రిపురం

మ్యారేజ్ బ్యూరోలు

ప్రస్తుతం తీరిగ్గా పెళ్లి సంబంధాలు వెతికే సమయం లేదంటూ ఎక్కువ శాతం మంది మ్యారేజ్ బ్యూరోలు పై ఆధార పడుతున్నారు. మరికొందరు వివాహ పరిచయ వేదిక లను వినియోగించుకుంటున్నారు ప్రస్తుతం వీటికి మంచి ఆదరణ ఉంది. ఇటీవలి కాలంలో ఐటీ రంగంలో ఉద్యోగాల కోసం మన యువత ఇతర దేశాలు వెళుతుండగా ఉద్యోగంలో స్థిరపడ్డాక తిరిగి మన దేశం వచ్చి వారం రోజులు వివాహం చేసుకొని అమ్మాయిని తీసుకువెళ్లాలని అంతకు మించి మరో రెండు సంవత్సరాల వరకు సెలవు లేవని హడావిడి పెట్టడం మామూలై పోయింది. దీంతో మ్యారేజ్ బీర్లు రంగంలోకి దిగి ఫోటోలు చూపించి వస్తువులకు సంబంధించి క్లుప్తంగా వివరాలు గల బ్రోచర్ను అందజేస్తున్నారు అప్పటికప్పుడు పెళ్లి చేసుకుని ఉద్యోగం చేస్తున్న దేశాలకు వెళ్లి పోతున్నారు.

- ఆడంబరంగా ఖర్చు

ప్రస్తుతం పెళ్లంటే ఓ ఆడంబరంగా భావిస్తున్నారు. ముందున్న ఆప్యాయత అనురాగాలు స్థానంలో ఎక్కువగా ఆడంబరాలు చోటుచేసుకుంటున్నాయి. ఆత్మీయంగా బంధుమిత్రులను ఏ ఆహ్వానించిన స్థానంలో ఆన్లైన్ పిలుపులోని సాధారణ వివాహ వివాహం 10 సంవత్సరాల కిందట ఐదు లక్షలతో చేయగలిగే వారు ప్రస్తుతం అది 25 శాతం పెరిగింది. కళ్యాణ మండపాలు బుక్ చేసుకునేందుకు కనీసం 25000 పైబడి చెల్లించాల్సి వస్తుంది . ఖరీదైన కళ్యాణ మండపాలు లక్ష నుంచి నాలుగు లక్షల వరకు కూడా చెల్లించాల్సి వస్తుంది. దీంతో ఒక వివాహం అట్టహాసంగా చేయడానికి ధనికులు ఎన్నో కోట్లు ఖర్చు చేస్తున్నారు. భోజనాల వద్ద కూడా మొక్కుబడి తనమే కన్పిస్తుంది. ముందు రోజుల్లో అరిటాకు వేసి నాణ్యత ప్రేమా అనురాగాలతో ఎన్నో రకాల పిండి వంటలు చేసి వడ్డించేవారు నేడు క్యాటరింగ్ అంటూ రకరకాల పిండి వంటకాలు ప్రాధాన్యత ఇస్తున్నారు . ఆహార పదార్థాలతో కొసరి కొసరి వడ్డించే బంధు మిత్రులు, చమత్కారాలు చతురోక్తులతో, వడ్డించే అమ్మలక్కలు, వరసైన వారు నేడు కనిపించడం లేదు. డైనింగ్ పూర్తిగా కేట రింగ్ సమస్త లకు అప్పగిస్తున్నారు. అన్నం పెట్టే వారు తినే వారు ఒకరినొకరు ఏమా త్రం పరిచయం ఉండరు ఆహారం తప్ప అందులో అభిమానం అనురాగం కొంచమైన కనిపించదు.

ఈవెంట్లుగా వివాహాలు

వివాహ సమయంలో వధూవరులకు కుటుంబాలను కలుసుకునేందుకు కూడా క్యూలో వెళ్ళవలసి వస్తుంది. ఇక పెళ్లి తంతు ఈవెంట్స్ సంస్థలకు అప్పగిస్తున్నారు. దాంతో కళ్యాణ ఘడియలు వచ్చేంతవరకు కుర్రకారు ఆర్టిస్టులతో సినీ పాటలు వినిపిస్తాయి. పెళ్ళి తంతులో కూడా ఫోటోలు, వీడియో గ్రాఫర్ హడావుడి ఎక్కువగా ఉంటుంది. వధూవరులు ఒకరినొకరు చూసుకొని తెలుగు ఫీల్ కావాల్సిన సమయంలో ల వీడియోలు ఫోటోగ్రాఫర్ల వైపు చూడాల్సి వస్తుంది. తాళి కట్టడం నుంచి తలంబ్రాలు పోసుకునే వరకు ఫోటో వీడియో గ్రాఫర్ వైపు చూసేలా కార్యక్రమాలను డిజైన్ చేస్తున్నారు ఫొటోస్ వీడియోస్ కోసం ఎన్నో లక్షలు ఖర్చు పెట్టాల్సి వస్తుంది. ఈ పరిస్థితిని వివరిస్తున్న మరి కొందరు పెద్దల వారి కాలం వివాహాలను తలుచుకొని నాటి ఆప్యాయతలు, అనురాగం ప్రేమ, ప్రేమాభిమానాలు, నేటి పెళ్లిళ్లలో కనిపించడంలేదని ఆడంబరాలు అట్టహాస లు మినహా పెనవేసుకునే పరిస్థితి కనిపించడం లేదని భావిస్తున్నారు.

సాంప్రదాయాలను గాలికి..

ఆనాటి కాలంలో సాంప్రదాయాలకు కట్టుబడి ఉండి వివాహ సమయానికి తాళి కట్టించేవారు నేడు వివాహ సంప్రదాయాలను గాలికి వదిలేసి ఫ్యాషన్ రంగానికి మారిపోతున్నారు వివాహానికికి మన సాంప్రదాయంలో మంచి విషయాలను ఉండేది, నేడు ఫోటోలకు విడియోలకు మాత్రమే అనుకూల ఇస్తున్నారు ఈ సాంప్రదాయం వదిలేసి ఆనాటి సాంప్రదాయం పాటిస్తే దాంపత్య జీవితాలు బాగా ఉంటాయని ప్రజలు భావిస్తున్నారు.

లక్ష్యసాధనే ధ్యేయంగా చదవాలి

- ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

విశాలాంధ్ర-ఖాజీపేట: విద్యార్థులు చిన్నతనంలోనే ఒక లక్ష్యం ఏర్పరచుకొని లక్ష్యసాధనే ధ్యేయంగా చదవాలని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ విద్యార్థినిలకు విశదీకరించారు. బుధవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల యందు నాలుగు లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన నీటి జలశుద్ధి కేంద్రాన్ని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ విద్యార్థినీలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ విద్యార్థినీలతో మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా అభివర్ణిస్తూ రాష్ట్రంలో పాఠశాలల అభివృద్ధి కోసం విద్యార్థుల చదువుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఈ అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకొని తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకొని అభివృద్ధి చెందాలని అదే విధంగా చదివిన పాఠశాలకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఉపాధ్యాయులు కూడా క్రమశిక్షణ నేర్పించడంతోపాటు విద్యార్థులు చదువులో ఏ మేరకు రాణిస్తున్నారని గమనిస్తూ వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా క్లాసులు తీసుకుంటూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, ఎంఈఓ స్వర్ణలత, ఆర్డబ్ల్యూఎస్ డీఈ శివరుద్ర గౌడ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శైలజ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈశ్వర్ రిఫ్రిజిరేటర్స్ ప్రారంభం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరం రమేష్ ఆల్ సందులో మసీదు దగ్గర ఈశ్వర్ రిఫ్రిజిరేటర్ షో రూమ్ను గజ్జల ఈశ్వర్ రెడ్డి గజ్జల కృష్ణవేణి దంపతులతో పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. బుధవారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఎయిర్ కండిషన్, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్లు, రిమోట్స్, ఎలక్ట్రికల్ కు సంబంధించిన ప్రతి ఒక్క వస్తువులు అన్ని రకాలైన నాణ్యత కూడిన పరికరాలు హెూల్ సేల్ రేటుకే లభించునని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రమోహన్ రెడ్డి, మురళీమోహన్ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక స్పృహతో మాదక ద్రవ్యాలను నిర్మూలిద్దాం: ఎంపీ అవినాష్ రెడ్డి

విశాలాంధ్ర-కడప: సామాజిక స్పృహతో మాదక ద్రవ్యాలను నిర్మూలించవలసిన బాధ్యత మనందరదని కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక మినీ సచివాలయ ఆవరణలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహనా కార్యక్రమం బుధవారం ఆయన చేతులమీదుగా పోస్టర్లు విడుదల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల మత్తు బారిన పడి అనారోగ్య సమస్యలతో సంసారాలు చిన్నాభిన్నం చేసుకోవడం ద్వారా జీవితాలు నాశనం చేసుకొంటున్నారని, ముఖ్యం గా యువత గంజాయి, పొగాకు లాంటి మత్తు పదార్థాలతో ఎదురయ్యే సమస్యల పట్ల అవగాహన కలిగి, వాటి జోలికి పోకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, బయపు రెడ్డి, బలరాం రెడ్డి, సాంబశివా రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిన్నప్ప, హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ , రసూల్, చంద్రమౌళి నూరుల్లా సేవాసమితి సభ్యులు సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర కడప, అన్నమయ్య జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో
పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు :
కమలాపురం, జమ్మలమడుగు, ఒంటిమిట్ట, దువ్వూరు, వి.యన్.పల్లి, వల్లూరు,
చక్రాయపేట, సిద్ధవటం, బద్వేల్ రూరల్, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, గోపవరం,
బి.కోడూరు, సి.కె.దిన్నె, కాశినాయన, చిట్వేల్, పుల్లంపేట, చిన్నమండ్యం, కె.వి.పల్లి,
కలకడ, కురబలకోట, ములకలచెరువు, రైల్వేకోడూరు రూరల్, పీలేరు రూరల్,
తంబళ్లపల్లి, నిమ్మనపల్లి, పెనగలూరు, ఓబులవారిపల్లి, మదనపల్లి రూరల్
వివరాలకు: 99855 89444